




# నల్లగొండ వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 18, మే 2023 | 16 పేజీలు





## హడావుడి చేసి చేతులు దులుపుకున్న అధికారులు




వివరాలు 2లో..

- ఇంచార్జిల చేతిలో సాగుతున్న పరిపాలన
- ఉమ్మడి జిల్లాలో 30 సర్పంచ్, 59 ఉపసర్పంచ్‌ల, 1570 వార్డు స్థానాలు ఖాళీ
- 31 నెలలు గడుస్తున్నా ఉప ఎన్నిక నిర్వహించిన ప్రభుత్వం
- పేరుకుపోతున్న ప్రజా సమస్యలు
- మరో 8 నెలల్లో ముంచుకొస్తున్న ఎన్నికలు

**గుండాల ప్రభాతవార్త:** వివిధ కారణాలతో ఖాళీ అయిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహించడానికి అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం గత మూడేళ్ల క్రితం పచ్చజెండా ఊపినప్పటికీ ఎన్నికల నిర్వహణకు ముందడుగులు పడిన దాఖలాలు కనిపించడం లేదు. ఆ తర్వాత ఎన్నికల ఊసే ఎత్తకపోవడంతో సర్పంచులు లేకపోవడంతో ఉప సర్పంచ్, అధికారులు కాలం వెల్లదీస్తున్నారు. యాదాద్రి జిల్లాలో 4 సర్పంచ్, 588 వార్డు సభ్యుల స్థానాలు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ పదవులు ఖాళీగా ఉన్న పంచాయతీల్లో ఉపసర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించారు. అలాగే వార్డు స్థానాలు పెద్ద సంఖ్యలో ఖాళీ అయ్యాయి. గత ఎన్నికల్లో

## పదేళ్ల తెలంగాణకు ఘనంగా దశాబ్ది ఉత్సవాలు




- జూన్ 2న తెలంగాణ అవతరణ 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు
- ఎమ్మెల్యేలు పూర్తిగా నియోజకవర్గాలకు పరిమితం కావాలి
- తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి
- ఎన్నికలు ఇక ఆరు నెలలే షెడ్యూల్
- తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలకు దిశ దశ నిర్దేశించిన ముఖ్యమంత్రి కేసీఆర్

**భువనగిరి ప్రభాతవార్త :** జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు 21 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఎన్నికలు జరగడానికి ఆరు నెలలు మాత్రమే అందులో నెల షెడ్యూల్ సమయం తీసేస్తే ఐదు నెలలే ఉన్నందున దశాబ్ద ఉత్సవాలలో ఎమ్మెల్యేలు మంత్రులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మంత్రుల ఎమ్మెల్యేలు విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారికి దిశ దశ నిర్దేశించారు. ఎమ్మెల్యేలు 8లో.

## వరకట్న వేధింపు కేసులో భర్తకు ఐదేళ్ల జైలు శిక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** వరకట్న వేధింపుల కేసులో భార్య మృతికి కారణమైన భర్తకు ఎఎస్‌జె నల్లగొండ కోర్టు యుఎస్306 ఐపిసిలో 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000 జరిమానా, మరియు యుఎస్498 (ఏ)ఐపిసిలో 1 సంవత్సరం ఆర్ఐ మరియు జరిమాన రూ. 1000 శిక్ష విధించినట్లు జిల్లా యస్.పి. తెలిపారు.

# ఘోర రోడ్డుప్రమాదం

- ఆరుగురు మృతి.. 8 మందికి గాయాలు
- సిఎం దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.1 లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- నర్సాపురంలో విషాదఛాయలు



2లో..

**దామరచర్ల, ప్రభాతవార్త :** నిర్లక్ష్యం, అతివేగం ఆరుగురు కూలీల నిండు ప్రాణాలు బలితీసుకోగా మరికొందరిని క్షతగాత్రులుగా మార్చివేసింది.పొట్టకూటి కోసం పొద్దు పొడవక ముందే కూలీకోసం పక్కరాష్ట్రానికి తరలిపోతున్న గిరిజన కూలీల ఆటోను లారీరూపంలో మృత్యువు కబళించింది. బుధవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో జరిగిన ఈ ప్రమాదంలో బాధితులంతా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి... నర్సాపురం గ్రామానికి చెందిన 23 మంది కూలీలు ఆటోలో ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తులిపాడు గ్రామానికి మి ర్చితోటలో పని చేసేందుకు బయలుదేరి

## వివరాల నమోదు ఇక లోకోస్ యాప్‌లోనే

- యాప్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- పారదర్శకతకు దోహదం
- పొరపాట్లకు చెక్

8లో...

# ఘోర రోడ్డుప్రమాదంలో ఆరుగురు మృతి







మొదటి పేజీ తరువాయి

వెళుతుండగా ఏపి సరిహద్దు గ్రామమైన పొందుగల వద్ద తెల్లవారుజామున 4.30 ప్రాంతంలో ఎదురుగా వేగంగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టడంతో 5గురు అక్కడికక క్కడే మృతి చెందారు. వారిలో మాలోతు కవిత(30), భూక్యా పద్మ(26), భూకా ్యసోని (50), ఇస్లావత్ మంజుల (25), పడిక్య సక్రి(35)లు కాగా తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులలో ఆస్పత్రికి తరలిస్తుండగా ఇస్లావత్ పార్వతి(40) మృతి చెందింది.



ఇస్లావత్ పార్వతి



మాలోతు కవిత



వద్య్య సక్రి



ఇస్లావత్ మంజుల

ఆటో డ్రైవర్వాజ్యతోపాటు మరో 7గురు గాయాలపాలు కావడంతో క్షతగాత్రులను ఏపిలోని గురజాల, తెలంగాణలోని మిర్యాలగూడకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ తీవ్ర దుర్ఘటనపై స్పందించిన ముఖ్యమ ంత్రి కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడంతోపాటు మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.1లక్ష చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు.



భూక్యా సోని



భూక్య పద్మ

### పలువురి నేతల పరామర్శ...



ప్రమాద సంఘటనపై స్పందించిన పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు మృతుల కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తంచేయగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారిలో స్థానిక ఎమ్మె ల్యే భాస్కర్రావు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై విచారించారు. అనంతరం గురజాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని బాధితులను, మృతదేహాలను పరిశీలించారు. అప్పటికపుడు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేయడంతోపాటు క్షతగా త్రులకు అయ్యే ఖర్చంతా తాను భరిస్తా నని భరోసా ఇచ్చారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమ ంత్రితో నేరుగా మాట్లాడి ఎక్స్గ్రేషియా ప్రకటించడంలో సఫలీకృతమయ్యారు. వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకు లు కుందూరు జానారెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి చనిపోయిన కుటుంబానికి రూ.15వేలు, గాయాల పాలైన వారికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేయడంతోపాటు ఏపిలోని గురజాల ఎమ్మెల్యే కాసు కృష్ణా రెడ్డితో కలిసి బాధితులకు న్యాయం చేయాలంటూ ఏపి ఉన్నతాధికారులతో మాట్లాడారు. డిసిసి అధ్యక్షులు కేతా వత్ శంకర్నాయక్, మున్సిపల్ ఫ్లోర్లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సంఘటనా స్థలానికి, గురజాల ఆస్పత్రికి చేరుకొని బాధితులను పరామర్శించడంతోపాటు బిఎల్ఆర్ మృతుల కుటుంబాలకు రూ.10వేల చొప్పున పరిహారం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి నరా ్సపురం గ్రామానికి చేరుకొని బాధితుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున పరిహారం అందజేశారు.

### నర్సాపురంలో విషాద ఛాయలు....

కూలీపనులు చేసుకునేందుకు వెళుతూ 6గురు మృత్యువాత పడటం, మరో 8మంది క్షతగాత్రులు కావడంతో నరా ్సపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. కూలీ చేసుకొని జీవించే వద్య్య సక్రికి ఇద్దరు ఆడపిల్లలు పెళ్లీడుకు ఎదిగి ఉండటంతో వారి పరిస్తితి అగమ్యగోచరంగా మా రింది. భూక్య పద్మ, ఇస్లావత్ మంజులలకు 10 ఏళ్లలోపు పిల్లలు ఉండటంతో ఆలనాపాలన చూసే తల్లులుమృతి చెందటంతో ఆ కుటుంబ రోదన చూపరులను సైతం కంట తడి పెట్టిస్తుంది.

### ఈ ఘోరానికి బాధ్యులు ఎవరు....

ఈ ఘోర ప్రమాదానికి కేవలం నిర్లక్ష్యమే కారణంగా కనిపిస్తుంది. పొట్టకూటి కోసం వలస కూలీ కోసం బయలు దేరిన వారు మృతు ్యవు వెంటాడుతుందని తెలియక 4గురు ఎకా ్కల్సిన ఆటోలో 22 మంది కిక్కిరిసి వెళ్ల డం వారినిర్లక్ష్యమా..? బండి కిస్తీలు చెల్లించేందుకు తప్పని తెలిసినా ఆటోలో పరిమితికి మించి తీసుకు వెళ్లడం ఆటోవాళ్ల నిర్లక్ష్యం... జరిమానాలు విధించడమే తప్ప ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను అరికట్టలేని పోలీస్, ఆర్టీఏ అధి కారుల నిర్లక్ష్యమా...? సుదూర కాలం ప్రయాణం చేస్తూ విశ్రాంతి లేకుండా మితిమీరిన వేగంతో నిద్ర ముంచుకు వస్తున్నా నిర్లక్ష్యంగా వాహ నాన్ని నడిపిన లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వెరసి ఘోర దుర్ఘటనలో 6గురు చనిపో గా మరో 8మంది గాయాలపాలై కుటుంబాలకు తీరని వ్యధను మిగిల్చారు.

# హడావుడి చేసి చేతులు దులుపుకున్న అధికారులు

మొదటి పేజీ తరువాయి

పోటీ చేసిన వారిలో చాలా మంది లెక్కలు చెప్పలేదు. దీంతో వారిని ఎన్నికల సంఘం అక్టోబర్ 9 2020 అనర్హులుగా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎన్నికల సంఘము జారీ చేసింది. ఖాళీగా ఉన్న సర్పంచ్ స్థానాలు ఆలేరు మండలం మంతపురి, బొమ్మలరామారం మండలం బండకాడిపల్లి, అడ్డగూగూరు మండలం కోటమర్తి సర్పంచ్ పదవులు వివిధ కారణాలతో ఖాళీగా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగలేదు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి పాలన కొనసాగుతోంది. ఆత్మకూర్(ఎం) మండలంలో పోతిరెడ్డిపల్లి, రహీంఖాన్ పేట, మోదుగుబాయిగూడెం, అడ్డగూడూరు మండలంలో కోటమర్తి, చిర్రగూడురు, గట్టు సింగారం, చిన్న పడిశాల, గోవిందాపురం, కొండంపేట, రేపాక(డి) బీబీ నగర్ మండలంలో బట్టుగూడెం, చిన్నరావులపల్లి, గుర్రాలదండి, జమీలాపేట, జంపల్లి, జియాపల్లి తండా, కొండమడుగు, నెమరగోముల, రావిపహాడ్ తండా, రావిపహాడ్, వెంకిర్యాల, ఎర్రబెట్టుతండా, రాఘవాపురం, ముగ్దుంపల్లి, పల్లెగూడెం, భువనగిరి గంగసానిపల్లి, ఆకుతోటబాయితండా, సరివేణికుంట, బొమ్మలరామారం మండలంలో తూంకుంట, రాంలింగంపల్లి, మైసిరెడ్డిపల్లి, కంచల్ తండా, ప్యారారం, మర్యాల చౌటుప్పల్ మండలంలో కొయ్యలగూడెం, గుండాల మండలంలో అంబాల, బండకొత్తపల్లి, గుండాల, మాసాన్పల్లి, నూనెగూడెం, వెలన్మజాల మోత్కూరు మండలంలో దత్తప్పగూడెం పనకబండ, పాలడుగు, సదర్శపూర్, సంస్థాన్నారాయణపురం మండలంలో బోటిమీది తండా, కడీల బాయితండా, కొర్రతండా, మహ్మదాబాద్, వెంక టబాయితండా, జనగాం, భూదాన్పోచంపల్లి మండలం సాయినగర్, రామన్నపేట మండలంలో నిధానపల్లికక్కరేణి, సూరారం, కొత్తగూడెం, కంకుడుపాముల తదితర గ్రామాల్లో వార్డు సభుప్యలు అధిక సంఖ్యలో ఖాళీ అయ్యాయి. ఇది ఇలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 59 ఉపసర్పంచ్లు ఖాళీగా ఉండగా అందులో సూర్యాపేట జిల్లాలో 10, యాదాద్రి జిల్లాలో 7, నల్లగొండ జిల్లాలో 42 మంది ఉపసర్పంచ్ పదవులు కోల్పోయినట్లు తెలుస్తోంది. అలాగే ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా 30 సర్పంచ్ స్థానాలు ఖాళీగా ఉండగా అందులో యాదాద్రి జిల్లాలో 4, సూర్యాపేట జిల్లాలో 4, నల్గొండ జిల్లాలో 22 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1570 వార్డు సభ్యులు ఉండగా యాదాద్రి జిల్లాలో 588, సూర్యాపేట జిల్లాలో 232, నల్గొండ జిల్లాలో 750 వార్డు స్థానాలు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆలేరు మండలంలో రాఘవాపురం, కొల్లూరు, శ్రీనివాసపురం, రాజాపేట మండలంలో కుర్రారం మోటకొండూరు మండలంలో ముత్తిరెడ్డిగూడెం, చాడ వలిగొండ మండలంలో అక్కంపల్లి, నర్సాయిగూడెం, సుంకిశాల ముద్దాపురం అమ్మనబోలు, చామాపూర్, యాదగిరిగుట్ట మండలంలో మాసాయిపేట, సైదాపురం, తుర్కపల్లి మండలంలో గొల్లగూడెం, జీతురాంతండా, మోతీ రాంతండా, వీరారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో వార్డు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇంచార్జ్ సర్పంచ్ల పర్యవేక్షణలో అభివృద్ధి పనులు సవ్యంగా జరగడంలేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉంటేఏ కొన్ని గ్రామాల్లో వార్డు సభ్యులు లేకుండానే కేవలం సర్పంచ్ల పర్యవేక్షణలోనే గ్రామంపంచాయతీ పరిపాలన కొనసాగుతున్న సంఘటన సైతం లేకపోలేదు. వాస్తవంగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల మెజార్టీ తీర్మాణంతో చేయాల్సి ఉంది. మూడు సంవత్సరాలుగా కొన్ని గ్రామపంచాయతీలో వార్డు సభ్యులు పూర్తిగా లేకపోవడం కేవలం గ్రామసర్పంచ్ ఉండడం, మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ లేకపోవడం కేవలం వార్డు సభ్యులే ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకపోవడంతో అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత మూడు ఏళ్లుగా వివిధ కారణాలతో ఖాళీ అయిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలను తక్షణమే భర్తీ చేసేలా మార్గదర్శకాలు ఏ మేరకు జారీ చేసి, గ్రామ అభివృద్ధికి ఏ మేరకు చేయూతనిస్తారో వేచి చూడాల్సిందే.

# వరకట్న వేధింపు కేసులో భర్తకు ఐదేళ్ల జైలు శిక్ష

మొదటి పేజీ తరువాయి

వివరాలలోకి వెళ్తె తేది 16/12/2013 రోజున మృతురాలి తండ్రి కట్టా రాములు తండ్రి నర్సింహ్మ, చిట్యాల పోలీస్ స్టేషన్లో తన కుమార్తె అయిన జోగి ఆండాలును జోగు కిష్టయ్య తండ్రి నర్సింహ చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన నిందితుడితో 2006లో వివాహం జరగగా ఆ సమయంలో వరకట్న కింద రూ. 1,20,000లు ఇవ్వగా ఆ తర్వాత వారు ఒక సంవత్సరం పాటు వారి దాంపత్య జీవితాన్ని సజావుగా నడవగా తరువాత కొన్ని రోజులుగా ఆమెను అనుమానించి మానసికంగా మరియు శారీరకంగా వేధించడం ప్రారంభించాడు. నిందితుని వేదింపులకు భరించలేక గుండ్రాంపల్లి లోని తన ఇంట్లో నిప్పటించుకొని ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయ త్నానికి పాల్పడగా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తరువాత డాక్టర్ల సలహామేరకు ఆమెను హైద్రాబా ద్లోని కొత్తపేట ఇండస్ ఆసుపత్రికి తరలించగా, ఆమె చికిత్స పొందుతూ 21/12/2013న మరణించింది. ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్ నిందితునిపై యు/ఎస్ 306 ఐపిసి, 498(ఏ)ఐపిసి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అనంతరం సరి అయిన ఆధారాలు కోర్టుకి అందజేయగా నేడు విచారణ అనంతరం వేదింపుల వల్ల ఆమె మృతికి కారణమైన భర్త జోగి కిష్టయ్యకి అసిస్ట్ సెషన్స్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్ యు/ఎస్306ఐపిసి 4 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000 జరిమాన 498(ఏ)ఐపిసి 1 సంవత్సరం ఆర్ఐ మరియు జరిమానా రూ.1000 (చెల్లించని పక్షంలో అతను 3నెలలు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిం దని తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితునికి శిక్షపడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ వి.మోహన్బాబు, వై.యాదగిరి, ప్రస్తుత యస్ఐ ఎన్ ధర్మ, పిపి జయరాం నాయక్, సిడిఓ కె. గణేశాచారి, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ వి. శ్రీనులను జిల్లా ఎస్పి అభినందించారు.

# ధాన్యం కొనుగోలులో జరిగే అవకతవకలు సరి చేయాలి

**: సిపిఎం జిల్లా కార్యదర్శి**

**ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

*నకిరేకల్, మే 17, ప్రభాతవార్త:*


ధాన్యం కొనుగోలులో జరిగే అవకతవకలు సరి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున నకిరేకల్ పట్టణంలోని నర్రా రాఘవరెడ్డి భవనములో జరిగిన సిపిఎం పట్టణ మండల కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభించి 20రోజులు గడిచిన నేటికి రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో వెనకబడి ఉన్నారని రైతులు పండించిన పంట కల్లాల్లో ఐకెపి కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిలువలు పేరుకు పోయాయని అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోయిందని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి సొసైటీ మార్కెట్ కమిటీ మిల్లర్లు మీలాగై తేమ తాలు తరుగు పేరుతో రైతుల్ని మోసగిస్తున్నారని



ఆరుకాలం కష్టపడ్డ రైతన్న గిట్టుబాటు ధర రాక పండించిన పంటను ప్రభుత్వాలు వెంటనే కొనుగోలు చేయకపోవడం మూలంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై అనేక ఆర్థిక భారాలను మోపడం జరిగిందని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో ప్రభుత్వ రంగ సంస్థలను చౌక ధరలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం ముఖ్యంగా పెట్రోల్ డిజిల్ గ్యాస్ ధరలు 100కు పైగా వందల శాతం మోడీ పాలనలో పెరిగాయని ఫలితంగా రవాణా చార్జీలు విద్యా వైద్యం ఖర్చులు విపరీతంగా పెరగడంతో సామాన్య మానవుని బ్రతుకులు దుర బ్బరంగా మారాయని విచారం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేదల రోజు కూలి రూ. 600లు ఉపాధి హామీలో పెంచాలని రెండు లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపిపి మర్రి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, నకిరేకల్ మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, యరకలి అంజయ్య, పుట్ట సత్తయ్య, బైరోజు ఇందిరా, చెన్నబోయిన నాగమని, వన్నాల శశికళ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్

*గుర్రంపోడ్, మే 17, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని వద్దిరెడ్డిగూడెం పర్యటించి దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేశారు. వద్దిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా కట్టబోతున్న రామాలయం దేవస్థానానికి జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ రూ. 1,00,116లు విరాళంగా ఇచ్చారు. మరియు జాల యాదయ్య రూ. 10,116లు విరాళంగా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామాల ప్రజలతో పాటు ఆర్ఎస్ సైదులు గౌడ్, వద్దిరెడ్డి నరసింహరెడ్డి, మేకల కోటిరెడ్డి, వద్దిరెడ్డి యాదగిరిరెడ్డి, వద్దిరెడ్డి రామంజరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, మేకల నాగిరెడ్డి, చందా గోవిందరెడ్డి, వద్దిరెడ్డి సురేష్‌రెడ్డి, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సబ్సిడీపై జీలుగా 30కెజి విత్తనాలు పంపిణి

*నకిరేకల్, మే 17, ప్రభాతవార్త:*



వ్యవసాయ శాఖ సబ్సిడీపై జీలుగా 30కెజి విత్తనాలు పంపిణీకి సిద్దంగా కోఆపరేటివ్ బ్యాంక్ (తాటికల్) చీమలగడ్డ నందు ఉన్నాయి. కావలసిన రైతులు భూమి యొక్క పట్టాదారు పాస్‌బుక్ జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్ మరియు రైతు సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నకిరేకల్ నందు సంప్రదించ గలరని కోరుచున్నాము. జీలుగా 30కెజిలకు ఒక బ్యాగుకు రైతు రూ. 843 చెల్లించాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, మే 17, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామానికి చెందిన కొమ్ము సహదేవ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి సహదేవ్ మృతి పట్ల చింతిస్తూ కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సహాయం ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి వల్లిశెట్టి మధు, సర్పంచి జక్కల భాస్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని నాగార్జున్‌సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ దృష్టికి తీసుకెళ్ళి ఉద్యోగం వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి, ఎంపిటిసి వలిశెట్టి మధు, తేరాటిగూడెం సర్పంచ్ జక్కల భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు సంకటిగిరిబాబు, మాజీ సర్పంచ్ కొమ్ము రామలింగయ్య, సింగిల్ విండో డైరక్టర్‌నడ్డి శంకర్, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్, మండల సీనియర్



నాయకులు భాషపాక యాదయ్య, వార్డు నెంబర్లు ముప్పిపల్లి శ్రీను, మారపాక మహేందర్, నిరసనమెట్ల దుర్గయ్య, కురుమేటి శ్రీను, నిరసనమెట్ల లింగయ్య, సంకటి నరసింహ, సంకటి మహేష్, నిరసనమెట్ల రాజు, కొండలు, కుందూరు శ్రీకాంత్, నిరసనమెట్ల వెంకటేశ్వర్లు, శంకర్, సౌజన్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

*బీబీనగర్, మే 17 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన నిరుడి మధు అనారోగ్యంతో మృతి చెందగా, బిజెపి నాయకులు కసగోని వంశీగౌడ్ సమ కూర్చిన క్వింటా బియ్యంను బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరుడి బాలనర్సింహ, జంగయ్య, కసగోని కిషన్, మర్రి నరేష్, అవినాష్, పర్వతం అరుణ్, నిరుడి మహేష్, లక్ష్మయ్య, శివ, గణేష్, చాట్ల వినోద్, రాజు, ఉట్ల శ్రీకాంత్, శివ, నిరుడి యాదగిరి తదితరులున్నారు.

## సిఎం కప్ క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

*సంస్థాన్‌నారాయణపురం, మే 17 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్ క్రీడా విజేతలకు ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి సమకూర్చిన బహుమతులను బుధవారం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కబడ్డీ మొదటి బహుమతిగా వెంకంబావితండా, రెండో బహుమతిగా నారాయణపురం, వాలీబాల్‌లో మొదటి బహుమతిగా సర్వేల్, రెండో బహుమతిగా కొర్రతండా, ఖోఖోలో మొదటి బహుమతిగా పుట్టపాక, రెండో బహుమతిగా నారాయణపురం, 100 మీటర్ల మహిళల పరుగుపందెంలో జనగాంకు చెందిన పూజిత, 400 మీటర్ల మహిళల పరుగుపందెంలో సర్వేల్‌కు చెందిన ఎం.శ్రీజ, వంద మీటర్ల బాలుర పరుగుపందెంలో నారాయణపురంకు చెందిన సిహెచ్. రాజేష్, 400 మీటర్ల పరుగుపందెంలో రాధానగర్ తండాకు చెందిన కె.నవీన్‌లు విజేతలుగా నిలిచారు. వారికి ఎంపిపి ఉమాదేవి, తహశీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపిడిఓ రాములు, ఎస్ఐ రాఘవేందర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నర్సింహారావు, వ్యాయమ ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేష్, మట్టయ్య, వెంకటేష్ తదితరులున్నారు.

## మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్‌ను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు 15 రోజుల పాటు మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్‌ను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పిలుపునిచ్చారు. స్థానిక పురపాలక కార్యాలయంలో ట్రిపుల్ ఆర్ కేంద్రాలకు సంబంధించిన కార్యక్రమంపై వార్డు ఆఫీసర్లు, మెప్మ ఆర్పీలకు అవగాహన కల్పించారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గృహాల్లో పాత వస్తువులు ఉపయోగంలో లేని న్యూస్ పేపర్, బుక్స్, ప్లాస్టిక్ ఐటమ్స్, అల్యూమినియం, రెక్సిన్, రబ్బర్, ప్లాస్టిక్, ఫైబర్, క్లాత్, థర్మకోల్ తదితర వస్తువులను ట్రిపుల్ ఆర్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇవ్వాలని, ఇందుకోసం ప్రతి వార్డులోని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వెంకటేశ్వర్లు, రేణుకుమార్, ఆర్పిలు, వార్డు అధికారులు తదితరులున్నారు.



## బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

**...పాల్గొన్న ఎమ్మెల్యే**

*దేవరకొండ,17మే, ప్రభాతవార్త:*



మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. బొడ్రాయి ప్రతిష్టామహోత్సవంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి, చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి, గిరిప్రసాద్, ఉప సర్పంచ్ సామల రవి, దొంతినేని సుదాకర్‌రావు, జానకి రామారావు, నరసింహారావు, మురళీధర్‌రావు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంత వేలం సొమ్ముపై డిల్‌పిఓ విచారణ

కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త



కట్టంగూరు గ్రామపంచాయతీ 2022-23 సంవత్సరానికి సంబంధించిన సంత వేలం సొమ్ము పంచాయతీ ఖాతాలో జమ అయిన విషయంపై రికార్డులను బుధవారం డిఎల్‌పిఓ కె.లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈమేరకు ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. 2022-2023సంత వేలం రూ.23 లక్షలకు కట్టంగూరుకు చెందిన నిమ్మనకోటి కిష్టయ్య వేలంపాట పాడి దక్కించుకున్నాడని కానీ రూ.10 లక్షలు మాత్రమే చెల్లించాడని మిగిలిన 13 లక్షలు చెల్లించలేదని తెలిపారు. ఇదే విషయమై పూర్తి నివేదికను డిపిఓ కు అందజేయనున్నట్లు తెలిపారు.ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్,వార్డుసభ్యులు ఉన్నారు.కాగా సంతవేలం సంబంధించి రికార్డులలో కేవలం ఐదు లక్షలు మాత్రమే చెల్లించినట్లు ఉందని మిగిలిన 18 లక్షలు చెల్లించే విధంగా కాంట్రాక్టర్ నిమ్మనగోటి కిష్టయ్యపై చర్యలు తీసుకోవాలని సర్పంచి చెనగోని సతీష్, వార్డు సభ్యులు కాపుగంటి గోపి, నిమ్మల యాదయ్య, పోడిచేటి శ్రీకాంత్, స్థానిక నాయకులు ఊట్కూరి శ్రీను డిఎల్‌పిఓకు వినతిపత్రం అందజేశారు.

### ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను సరిచేయాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల

కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త



మండలంలోని దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం, ఎరసానిగూడెం, కమ్మగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పరిశీలించి రైతులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని తెలిపారు.కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐకేపీ కేంద్రాల్లో సరిపోయినన్ని గోనెసంచులు, లారీలు,పట్టాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామక్రిష్ణ, పెంజర్ల కృష్ణ, ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు,ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎంపిపి

కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటె ఏదైనా సాధించవచ్చునన్నారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పోరెండ్ల సునీత,ఎపిఓ కడియం రాంమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి, పాఠశాల పిడి విజయ్‌కుమార్, పీఈటీలు రాజశేఖర్, శ్రీకాంత్,సైదులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలతో ప్రతిభ వెలుగులోకి : జడ్పీటిసి

కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త



గ్రామీణ స్థాయిల ద్వారా ప్రతిభ వెలుగులోకి వస్తుందని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు పరిచయం చేసుకుని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతి వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సియం కప్ పేరిట మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిక్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం, ఉన్నత విద్య అభ్యాసం కోసం 0.5శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని,క్రీడలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు అంతటి శ్రీనివాస్,రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య,నాయకులు పులిగిల్ల సైదులు,ఎపిఓ కడియం రాంమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి, పాఠశాల పిడి విజయ్‌కుమార్, పీఈటీలు రాజశేఖర్, శ్రీకాంత్,సైదులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు

కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త

వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీ పైన జిలుగ విత్తనాలు(30 కేజీల బస్తా రూ.842.70) కట్టంగూర్ మండలంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్ వెల్లడించారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ బుధవారం నుంచి ఆగ్రో రైతు సేవ కేంద్రం కట్టంగూరులో, ఆగ్రో రైతు సేవ కేంద్రం ఈదులూరులో అందుబాటులో ఉంటాయని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాలు కావలసిన రైతులు మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, ఆగ్రో రైతు సేవా కేంద్రం ఈదులూరులో వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంప్రదించాలని ఎఓ రైతులకు సూచించారు.

## ముగిసిన క్రీడా పోటీలు.. బహుమతుల అందజేత

డిండి, మే 17 ప్రభాతవార్త



గత మూడు రోజులుగా డిండి మండలకేంద్రంలో జరుగుతున్న సిఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. స్థానిక ఎంపిపి మాధవరం సునీతా జనార్దన్‌రావు, సర్పంచి మేకల సాయమ్మకాశన్న,ఎంపిడిఓ గిరిబాబు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. కబడ్డీలో ఉమెన్స్ ప్రథమ బహుమతి చెరుకుపల్లి, సెకండ్ ప్రైజ్ తవక్లాపూర్, కబడ్డీలో బాయ్స్ ఫస్ట్ ప్రైస్ చెరుకుపల్లి, సెకండ్ ప్రైజ్ గుండ్లపల్లి, వాలీబాల్ బాయ్స్ ఫస్ట్ ప్రైస్ తవక్లాపూర్, సెకండ్ ప్రైజ్ చెరుకుపల్లి, కోకో బాయ్స్ ఫస్ట్ ప్రైస్ చెరుకుపల్లి, సెకండ్ ప్రైజ్ తవక్లాపూర్ జట్టులు సాధించాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీతజనార్దన్‌రావు, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసిలు ఎ.టి.రాధికాకృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఎంపిడిఓ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డిండి, మే 17 ప్రభాతవార్త

ప్రభుత్వ ఐ.టి.ఐ డిండిలో కోప, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ,ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ కొరకు 17-05-2023 నుండి 10-06-2023 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డిండి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్యత తెలిపారు.

## నేడు తెలంగాణ ఎడ్‌సెట్ 2023

నల్లగొండటౌన్, మే 17 ప్రభాతవార్త

రెండు సంవత్సరాల కాల వ్యవధిగల బిఈడి కోర్సు ప్రవేశపరీక్ష తెలంగాణ ఎడ్‌సెట్ 2023 ను మే18వ తేదీన నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 31,725 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మే 18వ తేదీన మూడు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మొదటి సెషన్ ఉదయం 9:00 నుండి 11గంటల వరకు,రెండవ సెషన్ 12:30 నుండి 2:30 వరకు, మూడవ సెషన్ సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 49 సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవలసిందిగా సూచించారు.అదేవిధంగా అభ్యర్థులు 90 నిమిషాల ముందుగానే హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తూ పరీక్షకు హాజరు కావలసిందిగా తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో థర్మల్ స్క్రీనింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

## ముగిసిన మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

చిట్యాలరూరల్, మే 17,ప్రభాతవార్త



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. వాలీబాల్,కబడ్డీ పోటీల విభాగంలో వెలిమినేడు జట్టు, ఖోఖో విభాగంలో పెద్దకాపర్తి జట్టు గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచాయి.ఈపోటీల్లోని విజేతలకు జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపిపి కొలను సునీతవెంకటేష్‌గౌడ్‌లు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ నేటి యువత చరవాణిలకు అలవాటు పడి ఇంటి నుంచి బయటకు రాకుండా బహిరంగ క్రీడా మైదానాలకు దూరం అవుతున్నారన్నారు. శారీరక క్రీడల వల్ల యువతకు ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో పోటీలకు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, మున్సిపల్ కమిషనర్ రాందుర్గారెడ్డి, ఎంపీవో పద్మ, సర్పంచి మర్రి జలేందర్‌రెడ్డి నాయకులు ఆరూరి స్వామి, ముద్దసాని వెంకట రమణారెడ్డి, తెల్సూరి లింగయ్య, వ్యాయమ ఉపాధ్యాయులు రవీందర్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను కమాండ్ కంట్రోల్ ఆఫీసు నుండి పర్యవేక్షణ

నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త

నేడు నిర్వహించే తెలంగాణ ఎడ్‌సెట్ 2023 పరీక్షను మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం కమాండ్ కంట్రోల్ ఆఫీసునుండి పర్యవేక్షించనున్నట్లు తెలంగాణ ఎడ్‌సెట్ 2023 చైర్మన్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రశ్నాపత్రం కోడ్‌ను విడుదల చేస్తామని అనంతరం నల్లగొండ ఎన్‌జీఆర్ పాఠశాలలో పరీక్షా విధానాన్ని పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు.

## టెండర్లు వాయిదా

నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వివిధ హక్కుల కొరకు బుధవారం నిర్వహించిన టెండర్ కమ్ బహిరంగ వేలం సరైన పాటదారులు లేకపోవడంవల్ల వాయిదా పడినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి నవీన్ కుమార్ తెలిపారు.కొన్ని వేలంపాటలు పూర్తయినా వాటికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని వాటిని పరిశీలించిన తరువాత పూర్తి సమాచారం అందజేస్తామని ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*హుజూర్‌నగర్‌రూరల్ మే 17 ప్రభాతవార్త*



మండలంలోని సీతారాంపురం గ్రామ రెవిన్యూపరిధిలోగల వేములూరి వాగులో బుధవారం ఉదయం 8గంటల స మయంలో గుర్తు తెలియని మృతదేహాన్ని చేపల వేటకు వెళ్లిన గంటసాల రామాంజనేయులు, ఊరుకొండ పెద వెంకన్నలకు కనిపించగా విషయాన్ని గ్రామ సర్పంచ్ సైదేశ్వరరావుకు తెలియజేశారు. మృతుని వయసు(40), ఎత్తు 5 అడుగులు ఉంటుందన్నారు. ఎవరికైనా మృతుని వివరాలు తెలిసిన ఎడల సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ కట్టవెంకటరెడ్డి తెలిపారు.

## 2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకముకు ధరఖాస్తులు

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకము యందు జిల్లాకు మొత్తము (100)సీట్లు మంజూరు కాగా అందులోని (90) సీట్లు ఎస్.టి ఉపకులాలకు మరియు (10) సీట్లు పి.టి.జి కులముల వారికి మంజూరు చేయడము జరిగింది మొత్తము సీట్ల నుండి 33శాతం బాలికలకు కేటాయిస్తూ 3వ తరగతి 50శాతం 5వ తరగతికి 25శాతం మరియు 8వ తరగతికి 25శాతం సీట్లను తరగతి వారిగా కేటాయించనైనది. కావున జిల్లా యందు గల గిరిజన తెగల యందు గల ఉపకులములకు చెందిన వారు మరియు పి.టి.జి ఉపకులమునకు చెందిన విద్యార్థిని/ విద్యార్థులు తేది 02.06.2023 లోపు ధరఖాస్తు చేసుకోవలసిందిగా కోరుచున్నాము. అందుకు సంబంధిత ధృవపత్రములు 1. కుల ధృవీకరణ పత్రము, 2 ఆధాయ ధృవీకరణ పత్రము, 3. ఆధార్‌కార్డు, 4. ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి తీసుకున్న బోనోఫైడ్ ధృవీకరణపత్రము, పాస్‌పోర్టు సైజు (2) ఫోటోలు, మరియు తల్లిదండ్రుల సంవత్సర ఆదాయము గ్రామీణ ప్రాంతముల వారికి రూ. 1.50లక్షలు మరియు పట్టణ ప్రాంతముల వారికి రూ. 2లక్షలకు మించరాదు. ఇతర సమాచారము కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అదికారి కార్యాలయము సంక్షేమ భవన్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నల్లగొండ యందు సంప్రదించవలెను. 08682 295715/9515181080 నెంబర్‌ని సంప్రదించగలరు.

## సిఎం కప్పు 2023 మండల స్థాయి ఆటల పోటీలు విజయవంతం

*కేతేపల్లి మే 17 ప్రభాతవార్త*



సిఎం కప్పు 2023 ఆటల పోటీలకు మండల స్థాయి 15వ తేది నుండి 17 తేది వరకు జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి పాఠశాలలో కేతేపల్లి, మే 17, ప్రభాతవార్త: ముఖ్య కార్యనిర్వహణ అధికారి జిల్లా పరిషత్ నల్లగొండ ప్రేమ్‌కరణ్ రెడ్డి ప్రారంభించిన పాటల పోటీలను మూడు రోజులు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కబడ్డీ మెన్ ఫస్ట్ ప్రైజ్ తుంగతుర్తి సెకండ్ ప్రైజ్ కేతేపల్లి, వాలీబాల్ మెన్‌ఫస్ట్ ప్రైజ్ చెరుకుపల్లి,సెకండ్ ప్రైజ్ కొప్పోలు, ఖోఖో ఫస్ట్ ప్రైజ్ చెరుకుపల్లి, సెకండ్ ప్రైజ్ కేతేపల్లి, అథ్లెటిక్స్ 400 మీటర్స్ రన్నింగ్ ఫస్ట్ ప్రైజ్ బి.అనిల్ కేతేపల్లి, సెకండ్ ప్రైజ్ వి.పరమేష్ కేతేపల్లి మరియు 100 మీటర్స్‌రన్నింగ్‌లో ఎల్.అశోక్ తుంగతుర్తి, సెకండ్ ప్రైజ్ కె. నితీష్ కొప్పోలు, ఇట్టి కార్యక్రమంలో బొప్పాయి స్వర్ణలత జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు కుంటలరమేష్ దీనిదయాల్ ఎంపిడిఓ కేతేపల్లి వెంకటేశ్వరరావు, చీకటిగూడెం సర్పంచ్ జానకిరాములు, కొత్తపేట మండల తహశీల్దారు మధుసూదన్‌రెడ్డి మండల పంచాయతీ అధికారి రమేష్, ఎం. వెంకట్‌రెడ్డి హెచ్‌యం గుడివాడ, పి.అశోక్ పిఈటి కొర్లపాడు మోడల్ స్కూల్ బట్టు గణేష్ పిఈటి కాసనగూడ బంటు రవి పిఈటి కొప్పల్ హైస్కూల్ ఎం సరిత పిఈటి చెరుకుపల్లి బి.సైదులు డిపాల్ స్కూల్ మహేష్ పిఈటి గురుకులపాఠశాల ఉపాధ్యాయులు స్థానిక పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు విఆర్ఏ వెంకన్న, గ్రామపంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## మీలో ఒకడిగా మీ సేవకుడిగా పని చేస్తా

### పిల్లి రామరాజు యాదవ్

*తిప్పర్తి, మే 17, ప్రభాతవార్త:*




మీలో ఒకడిగా మీ సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అంటూ తిప్పర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పర్తి మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ కలిసి నాకు నల్లగొండ నియోజకవర్గానికి సేవ చేసేందుకు మీలాంటి సీనియర్ అనుభవజ్ఞులు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ ప్రజల ప్రేమ అభిమానం ఆదరణ ఆశీస్సులతో అభివృద్ధి ధ్యేయంగా కేసిఆర్ నల్లగొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరస్తూ వారి అడుగుజాడల్లో భవిష్యత్తులో అభివృద్ధియే ధ్యేయంగా నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ మరియు ఇంటింటి సంక్షేమ పథకాలు తెలియజేయడం కోసం ప్రజాబాట కార్యక్రమంతో పాటు మీ ఆశీస్సులు కోరుతూ మీ ముందుకు వస్తున్నాను అని అన్నారు. నన్ను దీవించి ఆశీర్వదించి మీలో ఒకడిగా మీ సేవకుడిగా పనిచేస్తానని రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నానని కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల జానయ్య యాదవ్, శంకర్, వెంకటేశ్వర్లు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు వాయిదా

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*

ఈ నెల 19 నుండి జరగాల్సిన డిగ్రీ 3,4,5,6 సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్‌లాగ్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా॥మిర్యాల రమేశ్ తెలిపారు.ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల అభ్యర్ధన మేరకు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలను తిరిగి మే 30 నుండి నిర్వహిస్తామని వాటికి సంబంధించి కాలమానిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## నేడు ఎడ్‌సెట్ పరీక్ష

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల శిక్షణార్థం నిర్వహించే బిఈడి కోర్సుకు ప్రవేశ పరీక్ష తెలంగాణ ఎడ్‌సెట్ 2023 ఈ రోజు నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 31,725 మంది అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకోగా నేడు మొత్తం 3 విడతల్లో పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 12.30 నుండి 2.30 వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.పరీక్షలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 49 సెంటర్లలో, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అభ్యర్థులు వెబ్‌సైట్ నుండి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, 90 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.కోవిడ్ ప్రోటోకాల్ ప్రకారం నిబంధనలు పాటించాలని, పరీక్షా కేంద్రాల్లో ధర్మల్ స్క్రీనింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## మనస్థాపంతో ఆత్మహత్య

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*



మనస్థాపానికి గురై రైలుపట్టాల క్రింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుగట్టు గ్రామానికి చెందిన రేగట్టె చంద్రారెడ్డి (45) మంగళవారం మండలంలోని దాసరిగూడెం శివారులో గల రైలు పట్టాలకింద పడి మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.చంద్రారెడ్డి చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అతనికి భార్య ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో రాణించాలి

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*



మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీలలో కూడా రాణించాలని మండలానికి మంచి పేరు తేవాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి క్రీడాకారులను కోరారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు.గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో పురుషుల, మహిళా కబడ్డీ పోటీలలో నార్కట్‌పల్లి జట్లు, మొదటి బహుమతి సాధించాయి, వాలీబాల్ అక్కెనపల్లి జట్టు, కోకో నెమ్మాని జట్టు మొదటి బహుమతి గెలుచుకున్నాయి.క్రీడాకారులకు కావాలసిన సహాయ సహకారాలను తాము అందిస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి గౌడ్, ఎంఈఓ నరసింహ, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రతవంతి వెంకటేశ్వర్లు, దాసరి రాజు, క్రీడల నిర్వాహకులు పిడి పిఈటి రామస్వామి, శ్రీదేవి, నాగమణి, గణేష్,కుమార్, వెంకటేశ్వర్లు, శ్రవణ్, పంచాయితీ కార్యదర్శి శుభానుద్దీన్ , రెవెన్యూ , విద్యాశాఖ సిబ్బంది , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె పరీక్షల శిబిరం

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*



హైద్రాబాదు కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాలలో బుధవరాం ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.గుండె వైద్య నిపుణులు డా॥సాగర్, డా॥విశాల్ వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన వైద్యం సూచించడంతో పాటు అవసరమైన వారిని హైద్రాబదుకు సిఫారసు చేశారు.వైద్య శిబిరంలో దాదాపు వెయ్యి మందికి గుండె పరీక్షలు నిర్వహించారు.వీరిలో 200 మంది ఓపి,200 మందికి ఇసిజి, 200 మందికి జిబిఆర్ఎస్, 2డిఇకో 125 మందికి, 25 మందిని హైద్రాబాదు కామినేనికి రిఫర్ చేసినట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది , మార్కెటింగ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ విత్తనాల సరఫరా ప్రారంభం

*నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రాయితీ విత్తనాల సరఫరాను నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రాంగణంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, మాంద్ర ఆర్బీఎస్ కోఆర్డినేటర్ దొండ రమేశ్, ఏఈఓలు లియాకత్ అలీ, విజయలక్ష్మీ, విష్ణువర్ధన్ రెడ్డి, సిఈఓ రవీందర్, రైతులు రేగట్టె తిమ్మారెడ్డి, మాదగోని నరసింహ, దుబ్బాక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలి

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*మఠంపల్లి మే 17 ప్రభాతవార్త*

రాజ్యాంగ సృష్టికర్త డా.బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడలలో నేటి యువత నడవాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం తన సొంత గ్రామమైన గుండ్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.బిఆర్.అంబేద క్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. పేద, బ డుగు, బలహీనవర్గాల అభు ్యన్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశాడని, ఆయనను స్మరించుకుంటూ ప్రతి ఒక ్కరు ఆయన అడుగు జాడలలో నడవాలని ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. అనంతరం తన తం డ్రి శానంపూడి అంకిరెడ్డి వర్ధంతి సందర్భంగా అంకిరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తన తండ్రి శానంపూడి అంకిరెడ్డి నిరంతరం గ్రామాభివృద్ధికి, గ్రామ ప్రజల అభ్యున్నతికి కృషి చేసేవాడని, ఆ యన అడుగు జాడలలో నడిచి ఆయన ఆశయసాధన కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మఠంప ల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య, గ్రామస్థులు, బిఆర్ఎస్‌నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం

*హుజూర్‌నగర్‌రూరల్ మే 17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18నుండి మే 15వరకు మండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో విజయవంతంగా నిర్వహించి బుధవారం క్యాంప్ కార్యక్రమంముగిసినట్లు కోఆర్డినేటర్ ఉదయగిరి శ్రీనివాస్ తెలిపారు. మండలవ్యాప్తంగా తమ టీం ద్వారా 10 గ్రామపంచాయితీలలో 10,217 మందిని పరీక్షించి 1812 మందికి నిర్ధారించిన కంటి అద్దాలను అందజేయడం, 597 మందికి ఆర్డర్ ద్వారా కళ్లజోళ్లు అందించి, 1255 మందిని కంటి ఆపరేషన్‌కు రిఫర్ చేసినట్లు తెలియజేశారు. 5 నెలలుగావివిధ గ్రామాలలో సేవలందించిన కంటివెలుగు సిబ్బందిని శ్రీనివాసపురం గ్రామసర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు కృతజ్ఞ్నతలు తెలిపి



సన్మానించారు. ఈ కార ్య క్రమంలో మండల ఆరోగ్యవిస్తరణాధికారి గజగంటి ప్రభాకర్, కంటి వెలుగు ఇంఛార్ జ్ ఇందిరాల రామకృష్ణ, డా.మంగ, ఆప్తమెట్రిస్ట్ జయంతి, అశోక్, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, అలివేలు, మంగ, విజయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

*చింతలపాలెం మే 17 ప్రభాతవార్త*



క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా యువతీ యువకులకు ప్రవేశపెట్టిన సిఎం కప్ 2023లో భాగంగా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన యువత వాలీబాల్‌నందు మొదటి బహుమతి గెలుపొందారు. ఖోఖోలో కొత్తగూడెం గ్రామానికి చెందిన యువత మొదటి బహుమతి గెలుపొందారు. క్రీడలలో గెలుపొందిన వారికి ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి చేతుల మీదుగా కప్‌లను, సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. అనంతరం కిష్టాపురంలో గెలుపొందిన వాలీబాల్ యువకులను జడ్‌పిటిసి చింతరెడ్డి చంద్రకళ అభినందించారు. ఇదేవిధంగా ఆటలలో గెలుపొంది ఊరికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జోగు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంఈవో సైదనాయక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి అద్దాల పంపిణీ

*తుర్క పల్లి ప్రభాతవార్త:*



జ్ఞతుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి అద్దాలను బుధవారం సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సరైన నెంబరు అద్దాలు లేని వారికి బుధవారం తెప్పించి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, ఏఎన్ఎం కరీంబి, ఆశా వర్కర్ మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

*మఠంపల్లి మే 17 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన బోనగిరి ఆగ్నేసమ్మ 35వ వర్ధంతి సందర్భంగా గ్రామానికి చెందిన కళాకారుల సంఘంహుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్య క్షుడు బోనగిరిబాబు బుధవారం మండలకేంద్రంలోని వృద్ధులకు, అనాధలకు వస్త్రదానం చేసి అనంతరం అన్నదాన కార ్యక్రమం నిర్వహించారు. తన తండ్రి బాలశౌరయ్య,బోనగిరి జ్యోతిని స్మరించుకుంటూ సెయింట్ జోసెఫ్ ఆస్పత్రి, వృద్ధాశ్రమంలో పేదలకు, అనాధలకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఏటా వారి జ్ఞాపకార్ధం అన్నదానం చేయడం, పేదలకు సహకరించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ రూబి, భద్రంరాజు వెంకట రామారావు, ఆన ంద్‌బాబు, జోసు, ఆశ్రమ సిబ్బంది రాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

*నేరేడుచర్లరూరల్ మే 17 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో బుధవారం గేదె మృతి చెందింది. గరిడేపల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన బచ్చు మట్టయ్య గేదె ఎండాకాలం గేదెలను వదిలిపెట్టడంతో మేతకువెళ్లి నేరేడుచర్ల మండలం బక్కయ ్యగూడెం గ్రామానికి చెందిన ముత్తినేని వెంకన్న పొలంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.75,000లు ఉంటుందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని విద్యుత్‌శాఖను కోరారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగంలో నల్లగొండ యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*




ఉమెన్ సేఫ్టీ వింగ్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నల్లగొండ జిల్లా యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్ వారు విధి నిర్వహణలో భాగంగా, బాండెడ్ లేబర్, చైల్డ్ లేబర్, మిస్సింగ్ అండ్ బెగ్గింగ్ కేసులు చేదించటంలో మరియు స్కూళ్ళలో కాలేజీలలో కూడళ్లలో హాస్టల్ స్టూడెంట్స్‌కి బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, బాలల హక్కులు, మానవ అక్రమ రవాణా నిరోధించడం తెలిసి తెలియని వయస్సులో ప్రేమ పేరుతో తల్లిదండ్రులకు దూరం అవుతున్న యువతులు, సెల్‌ఫోన్ ప్రభావంతో పక్కదారి పడుతున్న యువత, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, గృహహింస, సైబర్ సెక్యూరిటీ, మహిళలపైన జరుగుతున్న నేరాలు, సోషల్ మీడియా డయల్ 100 వాటి గురించి వస్తృత అవగాహన కల్పించడంలో రాష్ట్రంలోని మిగతా యూనిట్ల కంటే మెరుగైన ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర మహిళా భద్రత విభాగం అడిషనర్ డిజిపి షికాగోయల్ ఐపిఎస్ అభినందించారు. వారి చేతుల మీదుగా ఏహెచ్‌టియు ఎస్.ఐ. జె.గోపాల్ రావుకి ప్రశంసాపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ ఎస్పీ అపూర్వరావు అడీషనల్ ఎస్పి ఏహెచ్‌టియు టీమ్‌కి అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రవణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*నల్లగొండ టౌన్, మే 17, ప్రభాతవార్త:*



టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం పట్టణంలోని టీఎన్జివోస్ జిల్లా కార్యాలయంలో టిఎన్జీవోస్ నాయ కులు, ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిఎంహెచ్ఓ కొండల్‌రావు మాట్లాడుతూ శ్రవణ్‌కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఎల్లప్పుడు ఉద్యోగుల సమస్యల సాధన కోసం పనిచేసే శ్రవణ్‌కుమార్ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, జిల్లా కోశాధికారి మేడి జయరాజ్, అసోసియేట్ అధ్యక్షులు దయాకర్‌రావు, జిల్లా మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమాదేవి, రాష్ట్ర కార్యదర్శి మురళి, చేపూరి నరసింహచారి, ప్రజాసంఘాల నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్, పందుల సైదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రవణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*నల్లగొండ టౌన్, మే 17, ప్రభాతవార్త:*



టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం పట్టణంలోని టీఎన్జివోస్ జిల్లా కార్యాలయంలో టిఎన్జీవోస్ నాయకులు, ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పుట్టిన రోజు కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిఎంహెచ్ఓ కొండల్‌రావు మాట్లాడుతూ శ్రవణ్‌కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఎల్లప్పుడు ఉద్యోగుల సమస్యల సాధన కోసం పనిచేసే శ్రవణ్‌కుమార్ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, జిల్లా కోశాధికారి మేడి జయరాజ్, అసోసియేట్ అధ్యక్షులు దయాకర్‌రావు, జిల్లా మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమాదేవి, రాష్ట్ర కార్యదర్శి మురళి, చేపూరి నరసింహచారి, ప్రజాసంఘాల నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్, పందుల సైదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నాగారం 17 ప్రభాతవార్త



ఈ నెల 15 నుంచి 23 వరకు జరిగే పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ మండల పరిధిలోని ఈటూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించి రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపిడిఓ శోభరాణి, ఎంపిఒ దార శ్రీనివాస్, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, పంచాయతీ కార్యదర్శి భవాని శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి 17 ప్రభాతవార్త



అంధత్వ రహిత సమాజమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావులపల్లి తండా గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవుని అవయవాల్లో కన్నుకు ప్రాధాన్యత ఉందని కళ్ళ కనపడకపోతే ప్రపంచమే చూడలేమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి చూపులేని వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ వెంకన్న, డాక్టర్ నాగునాయక్, వైద్య సిబ్బంది సోమయ్య, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పులాని, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మండల పాలడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ పెద్దలు కొంపెల్లి నర్సయ్య(92) మంగళవారం అకాల మరణాన్ని చింతిస్తూ, నర్సయ్య నాటి నుండి నేటి వరకు మువ్వెన్నెల కాంగ్రెస్ జెండాను వీడకుండా, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల పాలన కంటే ముందు నుండి ఒక నమ్మకమైన సిద్ధాంతం గల కార్యకర్తగా క్రియాశీలకంగా పని చేశారని, వారి మరణం కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పాలడుగు గ్రామ శాఖ పక్షాన వారి కుటుంబ సభ్యులకు రూ.6వేలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, ఉపసర్పంచ్ ఎల్ల భగవంత్, ముక్కాముల గంగుముల్లు, కందికట్ల గణేష్, ముక్కర్ల మహేష్, నర్సిమ్మా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల జీవితాలతో ఆటాడుకుంటున్న మిల్లర్లు

**సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్**

మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామ పంచాయితీలో పిఎసిఎస్ సల్కునూరు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఐకెపి పిఎసిఎస్ ద్వారా గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మొన్నటివరకు అకాల వర్షాలతో ధాన్యం తడుస్తూ మొలకెత్తడం జరిగిందన్నారు. వారం రోజులుగా తడిసిన ధాన్యాన్ని రైతులు ఎంతో శ్రమించి ఆరబెట్టుకోవడం జరిగిందన్నారు. ధాన్యం మ్యాక్చర్ వచ్చినప్పటికీ కనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి సిబ్బంది హమాలీలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కల్పించకపోవడంతో లారీలకు లోడ్‌చేసిన తర్వాత వారం రోజుల నుండి మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకుండా కొర్రీలు పెట్టడం వలన సరైన సమయంలో లారీలు కొనుగోలు కేంద్రాలకు రాకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎగుమతి చేసిన ధాన్యం మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకుంటే లారీ వెంటనే తిరిగి కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తే ధాన్యం త్వరగా పూర్తవుతుందన్నారు. మిల్లర్లు ధాన్యం పలుకు ఉందని, ముక్కినాయి బియ్యం నూకలు అవుతున్నాయి అని రకరకాల సాకులు చెబుతూ ధాన్యాన్ని సరైన సమయంలో దిగుమతి చేసుకోకపోవడం కారణంగా లారీ వాళ్ల సమయం మిల్లుల్లో వృథా కావడంతో ఇబ్బందులు పడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డిఎస్ఓలతో పాటు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మిల్లర్లు, గోదాంలకు ఎగుమతి చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేయించినట్లయితే పది పదిహేను రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ధాన్యం పూర్తవుతుందని, అదేవిధంగా మండలంలోని రైతాంగాన్ని ఆదుకున్న ఆరు అవుతారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి సింగం రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, జానయ్య, ఎల్లమ్మ, రాములు, కృష్ణ, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### మాడ్గులపల్లి ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవాకేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆగ్రో రైతు సేవాకేంద్రంలో నిల్వ ఉంచిన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన ఆథరైజ్డ్ డీలర్ల మాత్రమే రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ తీసుకొని రావాలని, రైతులు ఎవరు, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు విత్తనాల విక్రయ డీలర్లు ఎవరైనా నకిలీ, మొలకెత్తిన విత్తనాలను అమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాల విక్రయ డీలర్లు ఎవరైనా నకిలీ, మొలకెత్తని విత్తనాలను అమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు అమ్మినప్పుడు ఆన్‌లైన్ చేసిన తర్వాత మాత్రమే విక్రయించాలని కలెక్టర్ సూచించారు. విత్తనాలు ఎరువులు అమ్మకంలో ఎటువంటి జాప్యం జరిగినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఆగ్రోరైతు సేవాకేంద్రం నిర్వాహకుడు కట్టా సిద్ధార్థరెడ్డిలు ఉన్నారు.

## సిఎంకప్ 2023 మండల స్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ

మాడ్గులపల్లి, మే 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సెవంత్‌డే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించిన సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడం కోసం గ్రామీణ క్రీడలు ఎంతో దోహదపడ్డాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుడ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. మండల జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ దండా జితేందర్ రెడ్డి, మండల క్రీడల మండల నోడల్ అధికారి ఆగామోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపిఒ రవికుమార్‌తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలి


అర్వపల్లి 17 ప్రభాతవార్త



ఈ నెల 19న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని ఏపూర్ గ్రామంలో జన్మించిన కామ్రేడ్ జన్నన్న కార్యకర్తగా తన ఉద్యమ ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదిగాడని అన్నారు. తన 64 సంవత్సరాల వయసులో 40 సంవత్సరం విప్లవ ఉద్యమానికి అంకితమై 14 సంవత్సరాలు రహస్య జీవితం గడిపారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమ కార్యాచరణ కొనసాగిందన్నారు. కామ్రేడ్ జన్నన్న త్యాగం మహోన్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక వీరభద్రం, వెంకన్న, సోమయ్య, నర్సయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, వెంకటయ్య, సతీష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

నాగారం 17 ప్రభాతవార్త




మండల పరిధిలోని ఫెస్టిసైడ్స్ మరియు ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ఉన్న సాయి నాథ్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణం లేని విత్తనాలు కొనుగోలు చేసి దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించి నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఓ రమ్యతేజ, కానిస్టేబుళ్ల నాగరాజు, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తెలంగాణకు ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గాలకు పరిమితమై తెలంగాణ తెచ్చినది మనమే అయినందున తెలంగాణ రాకముందు జరిగిన అభివృద్ధి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి జరుగుతున్న అభివృద్ధిని జరుగుతున్న పనుల వివరాలను ప్రజలకు వివరించాలని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రచారం చేసుకోవడానికి తక్కువ సమయం ఉంటున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా అభివృద్ధి చేసిన నాయకులుగా ఓట్లు అడిగే హక్కు తమకు మాత్రమే ఉన్న నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లి మరింత దగ్గరగా ఉండి విశ్వాసం పొందాలని అన్నట్లు తెలిసింది. 21 రోజుల దశాబ్ది ఉత్సవాలను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. 119 నియోజకవర్గాలలో 12 నుండి 20 నియోజకవర్గాలలో పార్టీ టికెట్ల కోసం ఇద్దరి నుండి ముగ్గురు పోటీ పడుతున్న నేపథ్యంలో అధినేత నాయకులు సూచించారు. కాంగ్రెస్ నుండి బిజెపి నుండి గట్టి పోటీని ఎదుర్కనే నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు, నాయకులు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పార్టీని బలోపేతం చేస్తూ గెలిపించాలని ఆదేశించడం జరిగింది. మంత్రులు వారి నియోజకవర్గాలపై దృష్టి పెట్టడంతో పాటు




బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై దృష్టి సారించి అక్కడ ఎమ్మెల్యేలను, నాయకులను ఎప్పటికప్పుడు కార్యోముకులను చేస్తూ పార్టీని విజయం వైపు నడిపించాలని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు. భువనగిరి, ఆలేరు, నకిరేకల్, మునుగోడు, మిర్యాలగూడ, చలకుర్తి, కోదాడ, నల్గొండ, దేవరకొండ నియోజకవర్గాలలోని పార్టీ ఎమ్మెల్యేలు ఇంటి పోరును ఎదుర్కొంటున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిపింది. ఆ నియోజకవార్గలలో కొనసాగుతున్న ఎమ్మెల్యే కాదని తమకు అవకాశం ఇవ్వాలంటూ ఇద్దరు నుండి ముగ్గురు వరకు టికెట్ అడుగుతున్నట్లుగా తెలిసింది. ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉన్న ప్రత్యేక సర్వే రిపోర్ట్ ప్రకారం రెండు మూడు చోట్ల అభ్యర్థులను మార్చే అవకాశం ఉన్నట్లుగా ఆ పార్టీ అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. ఎన్నికల షెడ్యూల్ తర్వలో రానున్న నేపథ్యంలో పార్టీ అధినేత ఎమ్మెల్యేలను నియోజకవర్గాలకు పరిగెత్తాలని, ప్రజల్లోనే ఉండాలని సూచింఇన నేపథ్యంలో ఎమ్మెల్యేలు గ్రామాల బాట పట్టడానికి తెలంగాణ దవాబ్ది ఉత్సవాల పేరుతో జూన్ 2 నుండి విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటనకు ప్రజల్లోకి రానున్నారు.

# గ్రామపంచాయితీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు





ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేస్తున్న దృశ్యం

**– ఈనెల 17నుండి 23వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య సేవలు**

**నేరేడుచర్లటౌన్ మే 17 ప్రభాతవార్త :** రాబోయే వర్షాకాలం దృష్ట్యా ప్రజల ఆరోగ్య భద్రతల పరిరక్షణ కోసం జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీలలో ఈ నెల 17నుండి 23వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈకార్యక్రమాలలో భాగంగా బుధవారం గ్రామపంచాయితీలలో పిచ్చిమొక్కలు తొలగించి రహదారులపై గుంతలనుపూడ్చివేసి చెత్తకుప ్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈనెల 18న రహదారులను, మురుగుకాలువల శుభ్రం,గృహాల నుండి వచ్చే మురుగునీరు నిల్వ ఉండకుండా అవగాహన కల్పించి ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రజలలో చైతన్యం కల్పించడం, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్‌వేయడం, సాయంత్రం అన్ని వీధుల్లో ఫాగింగ్ చేయడం, ఈనెల 19న వాటర్ ట్యాంకులను, అన్ని త్రాగునీటి వనరులను, పశువుల తొట్లను శుభ్రపరిచి క్లో రినేషన్ చేయాలి. గ్రామంలోని అన్ని పైపులైన్లు గురి ్తంచి వాటిని మరమ్మతులు చేయాలి. దోమల నివారణకు మ ందులు స్ప్రే చేయాలి. హరితహారం మొక్కలకు, నర్సరీ మొక్కలకు గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ద్వారా వాటరింగ్ చేయాలి. ఈనెల 20న వైకుంఠదామాన్ని, సెగ్రిగేషన్ షెడ్‌ను శుభ్రపరచాలి. వైకుంఠదామాలకు విద్యుత్, నీటివసతు లను కల్పించే చర్యలు తీసుకోవాలి. పొడిచెత్త, తడిచెత్త వేరువేరుగా ఇచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించా లి. ఈనెల 21న శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, భవనాలను కూల్చివేసి, పాడుబడ్డ బావులను పూడ్చివేయాలి. నిరుప యోగంగా ఉన్న బోరుబావులను పూడ్చివేయాలి. ఖాళీ స్థలాలను శుభ్రపరచాలి. గ్రామస్థులు భాగస్వామ్యం చేస్తూ శ్రమదానం చేయాలి. ఈనెల 22న గ్రామంలోని ప్రభుత్వ ప్రజోపయోగ సంస్థలను శుభ్రం చేయాలి. గ్రామంలో ని ప్రజలందరు వ్యక్తిగత అవగాహన కల్పించాలి. బహిరంగ విసర ్జన లేని గ్రామంగా రూపొందించాలి. మిగిలిపోయిన అన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి అవి పూర్తయ్యే విధంగా చర్యలుతీసుకోవాలి. గ్రామంలో పరిశుభ్రమైన హరితహారం ద్వారా ఇచ్చిన మొక ్కలను బాగా పెంచి క్లీన్ అండ్ గ్రీన్ హౌజ్ కలిగిన మూడు ఇండ్లను గుర్తించి సన్మానించాలి. ఈ ఏడురోజుల కార్యక్రమంలో బాగా పని చేసిన గ్రామస్థాయి సిబ్బందిని సన్మానించాలని, అన్ని గ్రామ పంచాయితీల సర ్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్, వార్డుసభ ్యలు, స్టాండి ంగ్ కమిటి, కోఆప్షన్ సభ్యులు,గ్రామస్థాయి అధికారులందరు కలిసికట్టుగా, ప్రణాళికబద్ధంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార ్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మన ఊరు మన బడి పనులను సత్వరమే పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంపై అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్‌లో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అమలు చేసే ఏజెన్సీల కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లతో రివ్యూ మీటింగ్ జరిగింది. ఇంటనీర్ల నుండి మన ఊరు మన బడి పనుల పురోగతిపై సమాచారం తీసుకుని పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 30 లక్షల నుండి కోటి రూపాయల వరకు టెండర్స్ ఫైనల్ కాని స్కూల్స్‌లో కూడా ఎస్ఎంసి పనులు అప్పగించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలన్నారు. మే 31 వరకు అన్ని స్కూల్స్‌లో పనులు పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాల లకు ఇబ్బంది లేకుండా చూడాల న్నారు. టెక్నికల్ సమస్యలను వెంటనే గుర్తించి ఎంబిలను త్వరగా రికార్డ్ చేసి పేమెంట్ త్వరగా ఎస్ఎంసిలకు చెందేవిధంగా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి, సెక్టోరల్ అధికారిని ఆండాళ్లు, పంచాయ తీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ కార్యనిర్వా హక ఇంజనీర్ లక్ష్మణ్, వివిధ ఏజెన్సీల ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఇంజనీర్లు టిసిఎస్‌డిఆర్ పి ప్రకాష్, టెక్నికల్ పర్సన్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

# వివరాల నమోదు ఇక లోకోస్ యాప్‌లోనే

**నడిగూడెం, మే 17 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఏర్పాటు చేసిన పొదుపు సంఘాల సేవలు రోజు రోజుకు విస్తృతమవుతున్నాయి. సత్ఫలితాలను ఇస్తున్నాయి. పొదుపు సంఘాల నుండి రుణాలు తీసుకుని మహిళలు ఉపాధి పొందుతున్నారు. మంజూరైన రుణాలతో కిరాణం, ఫ్యాన్సీ షాపులు, టైలరింగ్, గాజుల దుకాణాలు తదితర షాపులను ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం కూడా మహిళల సంక్షేమం దృష్ట్యా వివిధ పథకాల కింద రుణాలను మంజూరు చేస్తుంది. మహిళా సమాఖ్యలు సదరు రుణాలను తీసుకుంటూ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవడంతో పాటు తిరిగి సకాలంలో చెల్లిస్తున్నారు. ఒకప్పుడు మహిళలకు అంతగా రుణాలు ఇచ్చే వారు కాదు. మహిళా సమాఖ్యలు ఏర్పాటు చేసిన తరువాత రుణాలను పొందుతున్నారు. మహిళా సాధికారతలో భాగంగా పలువురు మహిళలు ఒక సంఘంగా ఏర్పడి రుణాలు తీసుకుని వస్తువులను సైతం ఉత్పత్తి చేసు ్తన్నారు. ఫినాయిల్, హ్యాండ్‌వాష్ శానిటైజర్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో, గృహ వినియోగదారులకు కావాల్సిన ఉత్పత్తులు కూడా అ ందుబాటులోకి తెస్తున్నారు. నాణ్యత, మన్నికతో కూడిన వస్తువులను తయారు చేసి తక్కువ ధరకు అమ్ముతూ ఉపాధి అవకాశాలను మహిళలు మెరుగుపర్చుకుంటున్నారు. ఉత్పత్తులకు కూడా మంచి ఆదరణ ఉండడంతో మహిళా సంఘాలు నాణ ్యతతో కూడిన వస్తువులను తయారు చేస్తూ అందరి ప్రశంసలను పొందుతున్నారు. ఉప్పు నుండి పప్పు వరకు అన్ని రకాల వస్తువులు దుకాణాల్లో ఏర్పాటు చేసి మార్కెట్ ధరకు తక్కువగానే అమ్ముతున్నారు. స్వయం సహాయక బృందాల మహిళలు రిటైల్ దిగ్గజాలకు ధీటుగా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థిక లావాదేవీలు, రుణాలకు సంబంధించి వివరాలను క్రమపద్ధతిలో నిర్వహించేందుకు గాను లోకోస్(ప్రజా నిర్వహణ ఆపరేట్ సిస్టమ్) యాప్‌లో మహిళా సంఘాల వివరాలు పొందుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా అధికారులు అమలుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండల స్థాయిలో సిబ్బందికి శిక్షణ కొనసాగుతుంది. రాష్ట్ర, జిల్లా స్థాయిలో శిక్షణ పూర్తి అయిందని అధికారులు అంటున్నారు. గ్రామాల్లో కూడా సిబ్బందికి లోకోస్ యాప్ ఆపరేటింగ్‌పై అవగాహన కల్పి ంచనున్నారు. సూర్యాపేట జిల్లాలో మండల సమాఖ్యలు 23, మహిళా సంఘాలు 17,394 ఉన్నాయి. గ్రామ సమాఖ్యలు 580 ఉన్నట్లు అధికారులు తెలిపారు. మహిళలను ప్రోత్సహించేందుకు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు గాను ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తుంది. ఈ క్రమంలో తీసుకున్న రుణాలు, చెల్లింపులు, వాయిదాలు, ఇతర వివరాలను నమోదు చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం లోకోస్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్‌లో మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యలకు సంబంధించి అన్ని వివరాలు నమోదు చేయవచ్చు. యాప్ ఓపెన్ చేసి చూసుకుంటే ఎంత రుణం తీసుకున్నారు? ఎన్ని వాయిదాల్లో చెల్లించాలి, ఇంకా చెల్లించాల్సింది ఎంత అనే వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. కేంద్ర ప్రభుత ్వం తీసుకున్న నిర్ణయంతో లెక్కల్లో పొరపాట్లు లేకుండా స్పష్టత ఉంటుంది. గతంలో పొదుపు సంఘాలను వివోఏలు, సీసీలు మానిటరింగ్ చేసేవారు. ఈ నేపథ్యంలో పలు చోట్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు రావడంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా లోకోస్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో శిక్షణ పూర్తి కాగానే ఈ నెలలో లోకోస్ యాప్‌ను అమలు చేసేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ లోకోస్ యాప్ ద్వారా పొదుపు లెక్కల్లో పొరపాట్లు జరగకుండా ఉపయోగపడనుంది. మహిళలు కూడా ఈ యాప్ అమలు చేయడాన్ని స్వాగతిస్తూ హర్షం ప్రకటిస్తున్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెన్‌పహాడ్, మే 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామపంచాయితీ కార్యాలయాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు బుధవారం ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామపంచాయతీ చుట్టు పరిసరాలను శుభ్రం చేయించాలని స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ ను వేగవంతంగా పూర్తి చేయాలని, గ్రామపం చాయితీ భవనానికి రంగులు వేయించాలని సంబంధిత అదికారులకు సూచిం చారు. అన్ని రోడ్లు, మురికి కాల్వలను శుభ్రబం చేయించి గ్రామపం చాయితీ ఆవర ణంలోని పిచ్చి మొక్కలను తొలగించి, ప్లాస్టిక్ లాంటి పాడుపడ్డ వస్తువులను తీసివేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్మశాన వాటిక దగ్గర జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. అంతకుముందు గ్రామంలో డీఆర్డిఏ సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తనికీ చేసి కొనుగోళ్ల వేగవంతం చేసి ఆదివారం నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేలా చూడాల ని సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహాసీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేస్, సర్పంచ్ షేక్ షరీఫ్ ఉద్దీన్,ఏఓ క్రిష్ణ,సందీప్,ఆర్ఐ దైద స్వప్న,ఏపీఎం అజయ్‌నాయక్,సీసీ శ్రీనివాస్,ఏఈఓ సంధ్య,కార్యదర్శి అఖిల్,రైతులు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలి

## జిల్లా పౌరసరఫరాల అధికారి

*హాలియా, ప్రభాతవార్త. మే 17:*

మిల్లర్లు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితంగా దిగుమతులు చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం అనుముల మండలంలోని వజ్రతేజ, అంజనేయ, బాలాజీ, కనకమహాలక్ష్మి, నిడమనూరులోని రాఘవాసాయి మిల్లుల్లో ధాన్యం దిగుమతులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ మరో 10 రోజులు మిల్లర్లు ఇచ్చిన టార్గెట్ ప్రకారం వేగవంతంగా దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు. అదే విధంగా వివిధ కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లు వద్దకు వస్తున్న ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని తాలుకాతం అధికంగా లేకుండా తీసుకురావాలని



కోరారు. వారి వెంట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మిల్లర్స్ చేకూరి సూర్యనారాయణ, చిట్టిపోలు కరుణాసాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 45 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు

## - హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు

*నేరేడుచర్లటౌన్ మే 17 ప్రభాతవార్త*

అద్దె భవనంలో అరకొర వసతులతో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉపకేం ద్రాలకు సూర్యాపేట జిల్లాలో 45 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సర్క్యులర్ విడుదల చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి చొరవతో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు మంజూరైనాయి. నియోజకవర్గంలోని పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని దిర్శించర్ల, గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గరిడేపల్లి, కల్మల్‌చెరువు ఆరోగ్యకేంద్రం పరిధిలోని పొనుగోడు, లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అమరవరం, బూరుగడ్డ, మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని యాతవాకిళ్ల, బికె.గూడెం, మేళ్ళచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కందిబండ, రామాపురం, గుడిమల్కాపురం, వేపలమాదారం, హేమ్లతండా, చింతలపాలెం ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు మంజూరైనాయి. ఆయా గ్రామపంచాయితీలు భవనాల నిర్మాణానికి స్థలంకు సంబంధించి గ్రామపంచాయితీల తీర్మానం చేసి సూర్యాపేటలోని జిల్లా ఆరోగ్యవైద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని సర్క్యులర్ జారీ చేశారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కృషితో జిల్లాలో




అత్యధికంగా 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాల నిర్మాణానికి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి మంజూరయ్యాయి. దీంతో వైద్యసిబ్బందికి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు అందే అవకాశం ఏర్పడుతుంది. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కృషి చేస్తున్నందుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# ముమ్మరంగా మన ఊరు-మన బడి పనులు

*తిపురారం,17మే, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలో మొదటి విడత గుర్తించిన పాఠశాలల్లోని పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సిడిపి ఉపాధి నిధులతో చేపట్టిన ఈ పనులను మండలంలోని 14 ప్రాథమిక,4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సుమారు 3కోట్ల వ్యయంతో చేపట్టేందుకు ఆర్అండ్ బి అధికారులు అవసరమైన అంచనాలు, సాంకేతిక,పరిపాలనా అనుమతులు ఇచ్చి, వారి పర్యవేక్షణలో పాఠశాల యాజమాన్య కమిటీలు చేపట్టాయి.అందులో భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు మంజూరు చేసి బాల బాలికలకు మరుగుదొడ్లు, వంటగదిలో ప్రహరీగోడల నిర్మాణ తదితర పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఆయా పనులలో భాగంగా మండలంలోని చౌళ్లతండా, పలుగుతండాలో ప్రారంభించిన పనులను పూర్తి చేసిన అధికారులు, మిగిలిన 12ప్రాథమిక పాఠశాలల్లో ఈ నెలాఖరువరకు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.అదేవిధంగా త్రిపురారం , చెన్నాయిపాలెం,నీలాయిగూడెం, పెద్దదేవులపల్లి జిల్లాపరిషత్ హైస్కూళ్లలో చేపట్టవలసిన పనులకు అన్నిరకాల అనుమతులు పొందిన అధికారులు ఆయా పనులు చేపట్టేందుకు టెండర్ ద్వారా గుత్తేదారులు పనులు చేపట్టాల్సి ఉంది .సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలి పారు. నిర్ణీత సమయంలో ఆ పనులు పూర్తి చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షా సమావేశాలలో ఇంజనీరింగ్ విభాగం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటివరకు చేసిన పనులకు ఎప్పటికప్పుడు వెంటనే బిల్లులు చెల్లించేలా చూడాలని పలువురు సర్పంచులు కోరారు.



## గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి

*తిపురారం,17మే, ప్రభాతవార్త:*

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ నెల 14నుండి 17వరకు జరిగిన సిఎం కప్ క్రీడలలో వివిధ విభాగాలలో 15నుండి 36సంవత్సరాల వయసు క్రీడాకారులు పాల్గొనగా,బుధవారం జరిగిన క్రీడల ముగింపులో విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కెసి.ప్రమీల, ఎంపిడివో అలివేలు మంగమ్మ, వైస్ ఎంపిపి



అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటి దూపాటి భిక్షంరాజు,గౌరవ సలహాదారులు శ్రీనివాస్‌రెడ్డి,పిడి రవీందర్, పిఈటిలు శ్రీనివాస్ రావు, ఉదయశ్రీ, పంచాయితీ కార్యదర్శులు ఆర్. వెంకటేశ్వర్లు, కంచి రమేష్, సిబ్బంది కలకొండ శివ ,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

*మేళ్ళచెరువు మే 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మాసశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, ముక్కోటి దేవీదేవతల ఆహ్వానం, పట్టువస్త్రాల సమర్పణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయచైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

*గరిడేపల్లి, మే 17, ప్రభాతవార్త*



మండలంలో నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ప్రియతమకుమార్ హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విత్తనాల దుకాణాలను, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లను గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి వ్యాపారి రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, ఎవరైనా నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో నకిలీ విత్తనాలు ఎవరైన అమ్మితే వెంటనే సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం కూల్చివేత

*నేరేడుచర్లరూరల్ మే 17 ప్రభాతవార్త*





మండలంలోని దిర్శించర్ల పాఠశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన పాత భవనంను బుధవారం జెసిబి సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య పనులను పర్యవేక్షించి మాట్లాడారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు రూ.49.50లక్షలు మంజూరైనట్లు తెలిపారు. దీనిలో భాగంగా గత60 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల పాతభవనంను కూల్చివేసి అదే స్థలంలో నాలుగు అదనపు తరగతిగదులు, డైనింగ్ హాల్‌ను నిర్మించడానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్‌వరాల కిరణ్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, రాపోలు మహేష్, సైదులు, వినోద్, వెంకటకృష్ణ,శంకర్ తదితరులుపాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి పరామర్శ

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సైదిరెడ్డి కుటుంబ సభ్యులను భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. సైదిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, ఇబ్రహీం, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జంపాల వెంకన్న ఉన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

హాలియా, ప్రభాతవార్త. మే 17:



హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామానికి చెందిన ఫాస్టర్ ఏబీ సుధాకర్, మున్సిపాలిటీ సిబ్బంది ఏలేటి సైదులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ జెడ్‌పీటీసీ యడవల్లి సోమశేఖర్, కౌన్సిలర్స్ పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, నకిరేకంటి సైదులుమాదిగ, అబ్బాస్, పరమేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన ఏకే పౌండేషన్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. మే 17:

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ బుధవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రెండో విడత గొర్రెల పంపిణీ జాబితాలో మిస్ అయిన



లబ్ధిదారుల అందరి పేర్లు వచ్చే విధంగా అధికారులకు సూచించాలని కోరగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ స్పందించినట్లు తెలిపారు. అదే విధంగా ఏకే పౌండేషన్ అధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు

## నూతన వధూవరులను అశీర్వదించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

హాలియా, ప్రభాతవార్త. మే 17:



హాలియా మున్సిపాలిటీ పరిధి 6వ వార్డుకు చెందిన వెలుగు రామలింగం కుమారుని వివాహం ఈనెల 11వ తేదీన జరిగింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి నూతన వధూవరులను వారి నివాసంలో అశీర్వదించారు. అయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, శరత్, శివలింగ, నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కనగల్, మే 17 ప్రభాతవార్త

అనుముల మండలం పులి మామిడి వాగులో నుండి కుమ్మ రికుంట గ్రామానికి అక్రమ ంగా ఎలాంటి అనుమతులు లే కుండా గోగు లింగయ్య తన ట్రా క్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా ఎస్ఐ నగేష్ పట్టుకున్నారు. తన సిబ్బం



ది చిన్న మాదారం కాల్వ వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుబడి చేసి గోగు లింగయ్య, ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు మేరీ లైఫ్ పోగ్రాంపై సమావేశం

హాలియా, ప్రభాతవార్త. మే 17:



అనుముల మండల ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సెంట్రల్ గరవ్నమెంట్ ఏర్పాటు చేసిన మేరీ లఃఫ్ ప్రొగ్రాంపై బుధవారం సీడీపీవో గందం పద్మావతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా లైఫ్ ఫర్ ఎన్విరాన్మెంట్‌పై నెల రోజుల పాటు అఉవట్ రిచ్ కార్యకలాపాలని నిర్వహించాలని ఇది రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవంన ముగిస్తుందన్నారు. నీరు అందా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పౌష్టికాహారం, అరోగ్యవంతమైన లైఫ్ స్టైల్, ఏడడబ్ల్యు సెంటర్‌లో రెయిన్ వాటర్ కొరకు హార్వెస్గింగులు, ఏడబ్ల్యుసీలో సురక్షితమైన తాగునీరు, మరుగదొడ్లకు నీరు అందించడం, క్లీన్ అఫ్ డ్రైవ్‌లో పాల్గొనడం, కమ్యూనిటీ వాటర్ బాడీస్, కాలనాగుణ అహారాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ఔషద మొక్కల వాడకాన్ని ప్రొత్సహించడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యాలయం నుంచి మెడికల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్, పోషణ అభియాన్ బీసీలు, జూనియర్ అసిస్టెంట్‌ల తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ రాంరెడ్డి సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్ మే 17 ప్రభాతవార్త



అమరజీవి కామ్రెడ్ పశ్య రాంరెడ్డి సేవలు మరువలేనివని ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత పశ్య శ్రీనివాసరెడ్డి,సిపిఐ సీనియర్ నాయకులు అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో కా మ్రెడ్ పశ్య రాంరెడ్డి వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ లక్షా ్యలను సాధించేందుకు ఈ ప్రాంతంలో విశేషంగా కృషి చేసిన మహనీ యుడు కామ్రెడ్ రాంరెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి తాను మరణించేంత వరకు నమ్మిన సిద్ధాంతానికి అనుకూలంగా నిరంతరం పోరాడిన కమ్యూనిస్ట్ నాయకుడు రాంరెడ్డి అన్నారు. అనంతరం ఇంటరీ ్మడియట్ ద్వితీయసంవత్సరం ఎంపిసి విభాగంలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన వైష్ణవిదేవిని సన్మానించారు. ఈ కార్య క్రమంలోజిల్లా కార ్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ ్వరి, కెవిఎన్.మూర్తి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, అమవరపు పున్నయ్య, జడ వెంకన్న, ఆర్.శ్రీనివాస్, సోమగాని కృష్ణ, గుండెబోయిన వెంకన్న, చిన్నగాని సైదులు, బత్తిని మల్లయ ్య, కొట్టు మోహన్‌రావు తదితరులున్నారు.

# కోదాడ విజయ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### మహిళ కడుపులో నుండి ఏడున్నర కేజిల కణితి తొలగింపు

కోదాడ రూరల్, మే 17 ప్రభాతవార్త

పట్టణంలోని విజయ ఆసుపత్రిలో డాక్టర్ కంభంపాటి వంశీకృష్ణ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ ప్రాణాలు కాపాడారు. డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరికి చెందిన ఉమారాణి అనే మహిళ కడుపులో నొప్పితో భాదపడుతూ బుధవారం వైద్యశాలకు వచ్చిందని తెలిపారు. సంబంధిత పరీక్షలు నిర్వహించి కడుపులో ఏడున్నర కెజిల కణితి ఉన్నట్లుగా గుర్తించామని తెలిపారు. వెంటనే శస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించామన్నారు. థైరాయిడ్, గ్రంధి హార్మోన్లు, ఓవరియన్లు, హార్మోనుల అసమతుల్యత వల్ల ఈ కణుతులు ఏర్పడుతాయని తెలిపారు. వీటిని వెంటనే గుర్తించి



శస్త్ర చికిత్స ద్వారా తొలగించాలని లేని పక్షంలో అవి పగిలిపోతే ప్రాణాలకు హాని కలుగుతుందని తెలిపారు. అరుదైన శస్త్ర చికిత్స చేసి మహిళ ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీకృష్ణకు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రకటన పట్ల కాంగ్రెస్ హర్షం

త్రిపురారం,17మే, ప్రభాతవార్త:

వ్యవసాయ పెట్టుబడులు రోజు రోజుకూ పెరగడం పట్ల ఆందోళన చెందుతున్న రైతులకు కేంద్రం అందించిన ఎరువుల ధరలు పెంచకపోవడం ప్రకటన స్వాంతన చేకూరుస్తుందని మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రతిఏటా వరికి మద్దతు ధర పెంచినప్పటికీ, దాంతో రైతుల పెట్టుబడులకు సరిపోవడడంలేదని, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందించడంతోపాటు ,భూసార పరీక్షలు, యాంత్రికరణవినియోగం,వ్యవసాయ పెట్టుబడి తగ్గించేందుకు మెరుగైన సాంకేతిక సహకారం అందించి రైతులకు అండగా నిలవాలని అన్నారు. విత్తనాల ఎంపికనుండి సరఫరా,రాయితిపైఎరువులు, ధాన్యం కొనుగోళ్ళవరకు వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ.సలహాలు,సూచనలు అందించాలని అన్నారు. అదేవిదంగా మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన మెరుగైన ,నాణ్యమైన విత్తనాలు అందించడంతోపాటు శాస్త్రేత్తలతోపాటు వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు తగిన సూచనలు అందించి పంటల మార్పిడిపై అవగాహన కలిగించాలన్నారు.

## సిఎం కప్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

చండూరు,17మే, ప్రభాతవార్త:



స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం మండల కమిటి చైర్మన్ పల్లె కళ్యాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాజి ఎంపిపి , కౌన్సిలర్ తోకల వెంకన్న, ఎంపిడివో యాకూబ్‌నాయక్‌లు గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, జిల్లా స్థాయిలో కూడా అత్తుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇ. అర్చన కమీషనర్ మొయిజుద్దిన్, ఎంపివో కె. స్వరూరాణి, కార్యాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నర్సరీల్లో మొక్కల పెంపకం

## మండలంలో 1.81 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

*నడిగూడెం, మే 17 ప్రభాతవార్త*

9వ విడత హరితహారానికి గాను మండలంలోని వివిధ గ్రామాల్లో నర్సరీల్లో మొక్కల పెంపకం కొనసాగుతుంది. 15 గ్రామపంచాయితీలలో మొక్కలు పెంచుతున్నారు. 1.81 లక్షల మొక్కల పెంపకం లక్ష్యమని అధికారులు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ మొక్కల పెంపకం కొనసాగుతుంది. జూన్ నెలాఖరు నాటికి మొక్కలను సిద్ధం చేసి జూలైలో నిర్వహించే హరితహారంలో నాటేందుకు అధికారులు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నారు. జామ, మునగ, బాదం, ఉసిరి, నేరేడు, వేప, గానుగ, తదితర మొక్కలతో పాటు పూలు, ఔషధ మొక్కలు కూడా పెంచుతున్నారు. ఎండ వేడిమికి మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు పై భాగాల్లో నెట్‌లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొక్కలు పెంచుతున్నారు. ఒక్కొక్క నర్సరీకి వాచర్‌ను నియమించారు. రోజుకు రూ. 257 ఈజీఎస్ కింద చెల్లిస్తారు. వాచర్‌లు మొక్కలకు నీళ్ల పోయడం, వాటి సంరక్షణ చర్యలు చేపడతారు. అధికారులు



ఎప్పటికప్పుడు నర్సరీలను పర్యవేక్షిస్తూ పలు సూచనలిస్తున్నారు. ఎంతో వెచ్చించి మొక్కలను పెంచుతున్న నేపధ్యంలో దెబ్బతినకుండా చూడాలని అధికారులు సూచిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మొక్కల పెంపకంతో పాటు సంరక్షణ చర్యలు కూడా తీసుకుంటున్నారు.

# పే స్లిప్‌ల ఆధారంగా వేతనాలు చెల్లించాలి

*మునగాల, మే 17 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే ఉపాధి కూలీలకు పే స్లిప్‌ల ఆధారంగా వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పే స్లిప్‌ల ఆధారంగా వేతనాలు చెల్లిస్తే అవినీతికి అవకాశం ఉండదన్నారు. ఏ పనికి ఎంత డబ్బు వస్తుందో పే స్లిప్‌ల ద్వారా కూలీలకు తెలుస్తుందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత సంవత్సరం పనిచేసిన వేతనాలు సుమారు రెండు నెలలకు సంబంధించిన వేతనాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో కూడా నాలుగు వారాలు అవుతున్నా, పనులు వేగవంతంగా జరుగుతున్నా వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఎండలో కూలీలు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడం సరైంది కాదన్నారు. వేతనాలు సకాలంలో అందించడంలో, సౌకర్యాలు అమలు జరపడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు



విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సరికొండ నాగరాజు, తమలపాకుల రాములు, మల్లయ్య, మేట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

# మండలంలో జడ్పీ సీఈవో సురేష్ ఆకస్మిక పర్యటన

*మునగాల, మే 17 ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. సురేష్ బుధవారం మండల పరిధిలోని విజయరాఘవపురం, రేపాల, నర్సింహులగూడెం గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులు, నర్సరీ, శానిటేషన్ పనులను, ఐకెపి కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చెరుకు మధు జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, మే 17 ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మధుసూదన్‌గౌడ్ జన్మదిన వేడుకలను నార్కెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మంగళవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. పలువురు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసుక లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు కోయగూర నర్సింహ, అన్నెబోయిన వెంకటేష్, నాతి శ్రీనివాస్‌గౌడ్, బొడిగె సాయికుమార్‌గౌడ్, నమ్ముల అనిల్‌కుమార్, బొడిగె ప్రభాకర్, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కూరాకుల విజయ్, నమ్ముల క్రాంతి, పంతంగి ప్రణయ్, నవీన్, అఖిల్, తరుణ్, చెరుకు సిద్ధు, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలో అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్థిక సహాయం అందజేశారు. 10వ వార్డుకు చెందిన దాసరి వెంకులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశదినకర్మ సందర్భంగా రూ. 5 వేలు, 7వ వార్డుకు చెందిన జిట్ట నరసమ్మ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాడూరి చంద్రం, కొనసం అశోక్, జిట్టా భిక్షం, జిట్టా రవి, గండమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త*

వడదెబ్బకు గురై మహిళ మృతి చెందిన జిట్ట లింగమ్మ(60) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన జిట్ట లింగమ్మ ఎండల తీవ్రతకు తట్టుకోలేక వడదెబ్బతో మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. పుట్టుకతో అంగవైకల్యంతో(చెవిటి) ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న లింగమ్మ మరణం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేసి వారికి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ



సంఘాల నాయకులు జిట్ట చంద్రయ్య, బొ ంది అయ్య, కృష్ణ, నర్సింహ, యాదయ్య, గణేష్, ముత్యాలు, రమేష్, ఈశ్వరమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల సమ్మెకు ప్రజా పోరాట సమితి మద్దతు

*చిట్యాల, మే 17 ప్రభాతవార్త*

గత 31 రోజులుగా 49 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో కూడా ధైర్యంతో చావుకు తెగించి త్యాగనిరతితో సమ్మె చేస్తున్న వీవోఏల సమ్మెకు ప్రజా పోరాట సమితి మద్దతు ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అనా న్నరు. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ జీతాలు తక్షణం రూ. 26 వేలకు పెంచుతున్నట్లుగా సీఎం కెసిఆర్ జీవో తెచ్చి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే సమస్యలను పరిష్కారం చేయాలని ఎట్లాగూ ఓడిపోతామనుకుంటే వివోఏల సమ్మె పోరాటాన్ని పట్టించుకోవద్దని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల సఘం నాయకురాళ్ళు ఎదుళ్ల లక్ష్మి, అద్దెల ఉమ, ఏడుకొండల వెంకటేష్, అంతటి వినోద, కోనేటి సుష్మిత, ఉయ్యాల శోభ, వడ్డేపల్లి రాణి, విజయ, సింగిరెడ్డి శోభారాణి, గుడిసె పద్మ, రమాదేవి, బూరుగు జ్యోతి, రాచమళ్ల అయిలయ్య యాదవ్, దూదిగామ గోపాల్, యామగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులు అందజేత

*చిట్యాల రూరల్, మే 17 ప్రభాతవార్త*

వ్యవసాయశాఖ ద్వారా రైతులకు వానాకాలానికి సంబంధించిన పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సబ్సిడీపై అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులకు ఈ విత్తనాలు చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము పొందుటకు రైతులు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులను తీసుకుని విత్తనాలను పొందాల్సి ఉంటుందని, ఇతర వివరాలు తెలుసుకోవడానికి మీ దగ్గర్లోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఏవో గిరిబాబు తెలిపారు.

# 48వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

ఆలేరు, మే 17, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో గత నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్‌ను పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 48వ రోజు చేరుకుంది. దీక్షలో కూర్చున్న జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య సీనియర్ నాయకులు కటకం నందం పత్తి రాములుకు పూలమాలలకు బదులు నల్ల కండువాలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బదుగు జహంగీర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అండర్‌పాస్ నిర్మాణం ఎందుకు ఆగిపోయిందో అసలు నిధులు ఎందుకు మంజూరు కాలేదు తన చేతగానితనం అసమర్థత నిర్లక్ష్యం ఏమితో ఆలేరు ఎమ్మెల్యే శ్రీ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిరాహార దీక్ష చేయబడి 48 రోజులు గడుస్తున్న స్పష్టమైన హామీ లేకపోవడం విచారకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అండర్‌పాస్ సాధన కమిటీ కన్వీనర్ బందెల సుభాష్, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కటకం రాజు, కార్యదర్శి కుడికాల మురళి, వద్దేమాన్ కిషన్, కటకం నందం, పత్తి రాములు, పూల హనుమంతు, కటకం వెంకటేష్, ఆలేటి శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణకు ఆర్ఆర్ఆర్ కేంద్రాలు ఏర్పాటు

తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో చెత్త సేకరణకు సంబంధించి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూస్, రీసైకిల్) కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్‌కు సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వాటి గురించి ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల వద్ద స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సభ్యులు ఉండాలని ఈ నెల 20 నుంచి జూన్ 5 వరకు పొడి చెత్తకు సంబంధించిన అన్ని రకాల ప్లాస్టిక్ వస్తువులు, వినియోగించిన దుస్తులు, కవర్ల నుంచి పుస్తకం వరకు ఆర్ఆర్ఆర్ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అఖిల, సానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)





బాస్కెట్ బాల్ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుడిగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాస్కెట్ బాల్ క్రీడను జిల్లాలో అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ నెల 20న క్రీడాకారుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి 27 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి యూత్ చాంపియన్‌షిప్ బాస్కెట్ బాల్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. అండర్-16 విభాగంలో జరిగే ఈ పోటీలకు బాలబాలికలతో సహా మొత్తం 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, బాస్కెట్ బాల్ అసోషియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఫరూక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బాస్కెట్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి, శోభన్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలిసెట్ పరీక్షలు

తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)



పాలిటెక్నిక్ కోర్సులో చేరడానికి బుధవారం నిర్వహించిన పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ తెలిపారు. తిరుమలగిరి పాలిటెక్నిక్ కళాశాల మరియు అనంతారం మోడల్ స్కూల్లో 348 మందికి గాను పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 25 మంది గైర్హాజరు కావడంతో 323 మంది హాజరయ్యారని ఆయన తెపారు.

# మహేంద్ర ట్రాక్టర్ షోరూంను ప్రారంభం

తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మహేంకరద ట్రాక్టర్ షోరూంను తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస మెకానిక్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహేంద్ర షోరూం చుట్టుపక్కల రైతులకు ఎంతో మేలు చేస్తుందని నేటి ఆధునీకతను రైతులకు అందజేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస వర్క్స్ షాపు యజయాన్యం, ఎంపిపి స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కోదాడ రూరల్, మే 17 (ప్రభాతవార్త)

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ హైద్రాబాద్ వారి ఆర్థిక సహకారంతో ఈ నెల 19న 150 మంది రైతులకు, యువతకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కెవికె ఇంచార్జి, సీనియర్ సైంటిస్టు అండ్ హెడ్ బి. లవకుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు, గ్రామీణ యువత పేర్లు, ఇతర వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

# విత్తన దుకాణాలలో తనిఖీలు

కోదాడ టౌన్, మే 17 (ప్రభాతవార్త)



వ్యవసాయ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా నిల్వ ఉన్నటువంటి విత నాలును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్లు విత్తన చట్టం ప్రకారం విత్తనాలను కొనుగోలు, నిల్వ చేయాలని ఆదేశించారు. ఇట్టి విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎడిఎ వాసు, ఏవో పాలెం రజిని, పట్టణ సిఐ ఆంజనేయులు, పట్టణ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

మునగాల, మే 17 (ప్రభాతవార్త)



మండలంలోని విత్తన దుకాణాలను, ఫర్టిలైజర్ షాప్‌లను బుధవారం మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఎస్ఐ లోకేష్‌ల ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని కనకదుర్గ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్, శ్రీ ఆదిత్య దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ బుక్స్, ఇన్‌వాయిస్, విత్తనాలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా రైతులు కూడా అనుమతి పొందిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

# సమాజ సేవకు గుర్తింపుగా కొలనుపాక వాసికి రవీంద్ర భారతిలో సన్మానం

ఆలేరు, మే 17, (ప్రభాతవార్త):



ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పర్యాటన శాఖ మరియు మన స్నేహం ఫౌండేషన్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక సేవ చేసిన ప్రముఖులకు అవార్డు అందించి శాలువాతో సత్కరించి, సన్మానం చేశారు.

# అంధత్వ నిర్మూలనే కంటి వెలుగు లక్ష్యం

*మిర్యాలగూడ క్రైం, మే 17 ప్రభాతవార్త*

అంధత్వ నిర్మూలనే కంటివెలుగు లక్ష్యమని మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరవతో ప్రతి పల్లెల్లో , మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వయోజనులైన వారందరిలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి ఉచితంగా మందులు, అద్దాలు ఉచితంగా అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిఅర్‌ఎస్ పార్టీ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్,డాక్టర్లు సంజయ్, ప్రసన్న,



శ్రీవాణి, సూపర్‌వైజర్ పూలమ్మ, పద్మ, పార్వతమ్మ, సరస్వతి, జ్యోతి, ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, లక్ష్మి, పిఅర్‌లు రాజేశ్వరి, భవాని, బిఅర్‌ఎస్ నాయకులు అయిల వెంకన్న, మొండికత్తి లింగయ్య, మోహన్‌రావు, ఉపేందర్, బాను తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలో రోడ్డు ప్రమాదం..క్షతగాత్రులను పరిశీలించిన ఎమ్మెల్యే

## -బాధిత కుటుంబాలకు రూ.5లక్షల అర్థిక సహాయం

*మిర్యాలగూడ క్రైం, మే 17 ప్రభాతవార్త*

ఎపిలోని గుంటూరు జిల్లా పొందుగుల గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికి చెందిన 6గురు మహిళా కూలీలు మృతి చెందాడు. వివరాలు పరిశీలిస్తే..నర్సాపురం గ్రామానికి చెందిన 20 మంది మహిళ కూలీలు కొద్ది రోజులుగా ఎపిలోని గురుజాల మండలం పులిపాడు గ్రామానికి మిరపకాయలు ఏరడానికి కూలి పనులకు వెళ్తూ ఉన్నారు. అదే క్రమంలో బుధవారం తెల్లవారుజామున 20మంది అటోలు వెళ్తుండగా అంధ్రా రాష్ట్రంలోని పొందుగల వద్ద ముందు నుంచి వేగంగా వచ్చిన లారీ అటోని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అటోలో ఉన్న ఇస్లావత్ మంజుల(26'), భూక్యా పద్మ(28), మాలోతు కవిత(30), ఇస్లావత్ పార్వతి(44), భూక్యా సోని(48), వద్య సక్రి(49)లు అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా వారికి గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. గురజాల ప్రభుత్వ అసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల అర్థిక సహాయం



అందజేశారు. గాయపడిన వారిని మిర్యాలగూడ అసుపత్రికి తరలించి, వైద్య ఖర్చులకు మరో 50 వేలు చెల్లించారు. రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సిఎం ఎపిలోని పొందుగుల వద్ద లారీ ప్రమాదం విషయాన్ని జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులు సిఎం కెసిఅర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సిఎం ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అదేశించినట్లు ఎమ్మెల్యే భాస్కర్‌రావు తెలిపారు. అయన వెంట మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ రాఘవేందర్‌లున్నారు.

# ప్రతి ఒక్కరు సిపిఅర్‌పై అవగాహన కలిగియుండాలి

## -మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి

*మిర్యాలగూడ రూరల్, మే 17 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ అరోగ్యం పట్ల శ్రద్ధ, బాధ్యత, అసక్తి సంకల్పం కలిగి మంచి జీవనశైలితో సంపూర్ణ అరోగ్యం సొంతం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో విద్యాశాఖ, ఉపాధిహామీ, ఐకెపి, మండల అభివృద్ధిశాఖ ఉద్యోగులకు సిపిఅర్‌పై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిపిఅర్ విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, గుండెపోటుకు గురైన వ్యక్తికి సిపిఅర్ చేయడంతో వ్యక్తి ప్రాణాలను కాపాడుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా అలగడప ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోయిజొద్దీన్ మాట్లాడుతూ వ్యక్తిని నేలపై వెల్లకిలా పడుకోబెట్టి రెండు చేతులతో ఛాతీ మధ్యలో బలంగా 30సార్లు ప్రెస్ చేయాలని సూచించారు. సిపిఅర్ చేయడంతో రక్తసరఫరా అగిపోయిన శరీర భాగాలకు తిరిగి రక్తం పంపిణి



అయ్యేలా చేస్తుందని, ఇంతలో మనిషి స్పృహలోకి వస్తాడని, ప్రతి రోజు నడక మొదలై యోగా, అటపాటల ద్వారా జీవనశైలిలో మార్పు వస్తే గుండెజబ్బులు, బిపి, షుగర్ వంటి జబ్బులు రాకుండా అరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్‌ఎస్ సీనియర్ నాయకులు నూకల హన్మంతరెడ్డి, గడగోజు ఏడుకొండల్, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

*భువనగిరి ప్రభాతవార్త:*

మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులకు ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి కే.ధనంజనేలు తెలిపారు. జిల్లాలోని 17 మండలాల్లో ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయి గవర్నమెంటు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ఫుట్బాల్, ఖో ఖో, క్రీడా పోటీలు నిర్వహించడంతోపాటు 2744 మంది పరుషులు, మహిళా క్రీడాకారలు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు ఈనెల 22న ఉదయం 8 గంటలకు భువనగిరి పట్టణంలోని సాంఘిక



సంక్షేమ గురుకుల పాఠశాలలో వారివారి కోచ్‌లతో కలిసి ఉదయం 8 గంటల వరకు రిపోర్ట్ చేయాల్సిందిగా జిల్లా క్రీడాల అధికారి తెలిపారు.

# క్రీడాకారులకు సర్టిఫికెట్ల బహుకరణ

*తిరుమలగిరి సాగర్, మే 17, ప్రభాతవార్తః*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 మండల స్థాయి క్రీడల పోటీలలో భాగంగా గెలుపొందిన, పాల్గొన్న క్రీడాకారులకు బుధవారం తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాగర్, తహసీల్దార్, ఎంఎస్‌వో, తలారి రవీందర్, పీఈటీ సునిత, మండల కో అప్షన్ సభ్యులు, క్రీడాకారులు ఉన్నారు.

# కబడ్డీ పోటీల్లో గెలిచిన టీంలకు బహుమతుల ప్రధానం

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో మండలస్థాయి క్రీడల పోటీల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత బుధవారం బహుమతులు అందజేశారు. కబడ్డీలో ప్రథమ బహుమతి మాలిపురం, ద్వితీయ బహుమతి తొండ, వాలీబాల్‌లో ప్రథమ బహుమతి చింతలకుంట తండా, ద్వితీయ బహుమతి తాటిపాముల, ఖోఖో ప్రథమ, ద్వితీయ బహుమతి తాటిపాముల టీంలు దక్కించుకున్నారు. గెలుపొందిన టీంలకు మెమోంటోటు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, చింతలకుంట సర్పంచ్ రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారికినికి ఆత్మీయ వీడ్కోలు

*భువనగిరి ప్రభాతవార్త:*



పదోన్నతిపై వెళ్తున్న జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేనికి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా అధికారులు, సీనియర్ సిటిజెన్ సభ్యులు, సిడిపిలు, ఐసిపిఎస్ బాలల పరిరక్షణ అధికార సైదులు, సిడబ్ల్యూసి బండారు జయశ్రీ, సిబ్బంది సఖి, నిర్వాహకులు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట నుండి మల్లాపూర్ వెళ్లే దారిలో ప్రగతి వెంచర్ సమీపంలో రోడ్డు పక్కన 35 నుండి 40 సంవత్సరాల వయసు గల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చెట్టుకి లుంగీతో ఊరి వేసుకుని చని



పోయాడు. ఈ వ్యక్తి యొక్క ఆచూకి తెలిసిన వారు ఇన్స్పెక్టర్ పోలీస్ 8712662476, సెక్టర్ ఎస్ఐ 8712662498, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ 7731093740 నెంబర్లను సంప్రదించగలరు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలి

### -ముగిసిన సిఎంకప్ పోటీలు

### -మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి

*మిర్యాలగూడ రూరల్, మే 17 (ప్రభాతవార్త)*

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహించిన సిఎం కప్ 2023 మండస్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతలకు మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, క్రీడల కన్వీనర్, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి ప్రశంసాపత్రాలతో పాటు క్రీడా దుస్తులను బహూకరించారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, ఖోఖోల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ ప్రథమ బహుమతి-అలగడప, ద్వితీయ-తడకమళ్ల జట్లు గెలుపొందాయి. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి మిర్యాలగూడ, ద్వితీయ బహుమతి-శ్రీనివాస్‌నగర్ జట్లు గెలుపొందాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసేందుకు సిఎం పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని , క్రీడల్లో ప్రావీణ్యం పెంచుకొని



ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంఇఓ బాలాజీనాయక్, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, పిడిలు కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటరత్నం, సైదులు, వెంకటయ్య, ఏడుకొండలు, దేవేందర్‌రెడ్డి, జనార్ధన్, రజిత, శోభారాణి, షమీమ్‌అక్తర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో కేసిఆర్ మనువడు హిమాన్షు

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మనవడు కల్వకుంట్ల హిమాన్షును ఆలయంలోకి ఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు.

# ముగిసిన సీఎం కప్పు క్రీడలు

*పెన్‌పహాడ్, మే 17, (ప్రభాతవార్త):*

గత మూడు రోజుల క్రితం స్థానిక కేజీబివి పాఠశాల ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం కప్పు మండల స్థాయి యువజన క్రీడలు బుధవారంతో ముగిసినట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. గత రెండు రోజుల నుండి క్రీడాకారులు ఎవరు రాకపోవడంతో మూడవ రోజు తాత్కాలికంగా వచ్చిన 4 టీంల క్రీడాకారులతో క్రీడలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాలను ప్రకటించారు. కబడ్డీ పురుషుల క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను ప్రకటించారు. కబడ్డీ వరుషుల క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను అనాజీపురం, అన్నారం, పురుషుల వాలీబాలు క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను గాజుల మల్కాపురం, అన్నారం, పురుషుల కోకో క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను అనంతారం, అన్నారం, వరుగుపద్యం, పురుషుల



క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గాజుల మల్కాపురం జి. సాయి, డి. శివ, అన్నారం జె. నాగస్వామి, ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులు గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శ్రీనివాస్, జానకి, అశోక్, పాషా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం తనిఖీ

### విదార్థులతో మాట్లాడించిన కలెక్టర్ రిజిస్టర్లు

### పౌష్టిక ఆహారం పరిశీలన



*సూర్యాపేట, మే 17, (ప్రభాతవార్త):*

పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీ నందు గల అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌష్టికాహారం కేంద్రంలో వారు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటుగా అర్బన్ సీడీపీఓ కిరణ్మయి, ఆయా జయమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*దేవరకొండ,17మే, (ప్రభాతవార్త):*

రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో తూం బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇప్పటికే అకాల వర్షాలతో వరి పంటలు దెబ్బతినడంతోపాటు ,ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు, అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రంగు మారి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు ఇచ్చి ,పంటబీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అధిక ధరలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు అందజేయాలని,లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ




కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనొద్దిన్, పార్లపల్లి కేశవరెడ్డి, కనకాచారి, నూనె రామస్వామి, పోలె వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాన్ని సందర్శించిన సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

*దేవరకొండ,17మే, (ప్రభాతవార్త):*



దేవరకొండ శాఖ గ్రంధాలయాన్ని నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విద్యార్థులను సమస్యల గురించి,సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రంధాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంధాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా కష్ట పడి చదవాలన్నారు.గ్రంధాలయానికి కావల్సిన పుస్తకాలు అందిస్తామన్నారు. ఆయన వెంకట పలువురు నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి పాటుపడాలి

*తుంగతుర్తి 17 (ప్రభాతవార్త)*

మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాటుపడాలని ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ కోరారు. బుధవారం మండల పరిధిలోని తూర్పుగూడెం, గానుగుబండ, సంగెం గ్రామాల్లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచనలతో మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. తూర్పుగూడెం గ్రామ అధ్యక్షుడిగా కన్నెబోయిన శ్రీకాంత్, గానుగుబండ గ్రామ అధ్యక్షుడిగా వీరబోయిన అంజయ్య, సంగెం గ్రామ అధ్యక్షుడిగా జటంగి మల్లేష్ యాదవ్‌లతో పాటు ఆయా గ్రామాల పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే పేదల బ్రతుకులు మారుతాయని ఆశించిన ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వంలో పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామాల వారిగా గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగాని సుధాకర్, మహేందర్, రామచంద్రు, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలి -సీపీఎం

<u>మోత్కూరు ప్రభాతవార్త:</u>
ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో కనీస వసతులు, త్రాగునీరు, టెంటు, ప్రాథమిక చికిత్స పెట్టే లాంటి కనీస వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గ్రామాలలో వలసలు నివారించి, స్థానికంగా పనులు కల్పించాలని, వామపక్షాలు అనాడు యుపిఎ ప్రభుత్వంతో పోరాడి సాధించిన, ఉపాధి హామీ చట్టాన్ని, నేటి మోడీ ప్రభుత్వం, ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఉపాధి హామీ ప్రదేశాలలో కాసేపు సేద తీరేందుకు నీడ, త్రాగెందుకు నీళ్ల లేక, ఎండ త్రీవతతో కూలీలు అల్లాడుతున్నారని, ఇంటి నుంచి త్రాగునీరు పట్టుకెలాల్సిన దుస్థితి ఉందని అన్నారు. కొలతల్లో తేడాలు ఉన్నాయని, డబ్బుల్లో కోతలు విధిస్తున్న అధికారులు, చట్ట ప్రకారంగా వారికి



కల్పించవలసిన, సౌకర్యాలపై మాత్రం దృష్టి పెట్టడం లేదని, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉపాధి కూలీలు వడ దెబ్బ బారిన పడుతున్నారని అన్నారు. అస్వస్థతకు గురైతే ప్రాథమిక వైద్యం కూడా అందని పరిస్థితి ఉందని, ఇటీవల కేంద్రం తెచ్చిన నూతన నిబంధనల ప్రకారం ఉదయం, సాయంత్రం రెండుసార్లు కూలీల ఫోటోలు అప్‌లోడ్ చేస్తేనే కూలీలకు రోజువారీ పూర్తి కూలీ అందుతుందని, దీంతో కూలీలు, కుదయం నుండి సాయంత్రం వరకు పని ప్రదేశాలలో ఉండవలసి వస్తుందని, ఈ క్రమంలో తప్పనిసరిగా ఆయా ప్రాంతాలలో, త్రాగునీరు, నీడు కోసం టెట్, ప్రాథమిక చికిత్స పెట్టే, ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20% అదనపు భత్యం కూడా చెల్లించేవారని, తదితర సౌకర్యాలు కల్పించాలనే నిబంధనలు ఉన్నా, క్రమ క్రమంగా ఈ చట్టానికి కేంద్రం నిధుల్లో కోత విధించటంతో సౌకర్యాలు కుదించుకుపోతున్నాయని విమర్శించారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం మూలంగా ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

### -ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్

<u>గుండాల ప్రభాతవార్త:</u>




గ్రామీణ క్రీడోత్సవాలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు మట్టిలోని మాణిక్యాలను వెలికితీతకు దోహదపడతాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు జాతీయ సమైక్యతకు తోడ్పడతాయన్నారు. క్రీడలు జాతీయ సమైక్యతకు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, ఎంపీడీఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చిదం వరలక్ష్మి ప్రకాష్, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఎస్ఐ డి.యాకన్న, ప్రధానోపాధ్యాయులు గిరివర్ధన్, విద్యా కమిటీ చైర్మన్ అబ్బాస్, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరులో చెక్‌డ్యాం నిర్మించాలి

### -కొండగడప ప్రధాన రోడ్డు వెంట రిలే నిరాహార దీక్ష

<u>మోత్కూరు ప్రభాతవార్త:</u>
మోత్కూరు పురపాలక పరిధిలోని కొండగడప బిక్కేరులో చెక్ డాం నిర్మించాలని, ఇసుకను తరలించవద్దని స్థానికులైన కొప్పుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు బుధవారం కొండగడప ప్రధాన రోడ్డు వెంట రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. తొమ్మిదేళ్ల క్రితం కొండగడపకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చెక్ డాం నిర్మాణం కోసం హామీ ఇచ్చారని, ఆ హామీలు నెరవేర్చాలని స్థానికు డిమాండ్ చేశారు. బిక్కేరు వెంట సుమారు 400 ఇసుక బోర్లు ఉన్నాయని, చెక్ డాం నిర్మాణం వల్ల ఇసుక పోట్లకు సరిపడా నీరు అందుతుందని తెలిపారు. ఇసుకను తరలించడం వల్ల తమ భూగర్భ



జలాలు వట్టిపోయి, ఇసుకపోరులకు నీరు దొరకక వ్యవసాయం చేసుకోవటం కష్టంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డాం నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శ్రీధర్‌రెడ్డి, మోత్కూర్ మున్సిపల్ 4 వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మ యాదయ్య, పసునూరి వెంకటరెడ్డి, కొమ్ము రాములు, తొంట తిరుపయ్య, నోముల రమేష్, పొన్నగాని యాదగిరి, లెంకల ఐలుమల్లు, లెంకల యాదగిరి, బోడ చంద్రయ్య, గజ్జలి మహేష్, దొంతరబోయిన భారతమ్మ, పూలమ్మ, ఎల్లమ్మ, తోంట గిరిబాబు, గోలి బిక్షం, శ్రీశైలం, ముత్తయ్య, ఉప్పలయ్య, నరేష్, యాదయ్య, ఎల్లప్ప, సుగుణమ్మ, యాదమ్మ, ఊరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మోత్కూరు మండల నాయకులు రిలే దీక్షకు మద్దతుగా మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రు, అవిశెట్టి ఐలుమల్లు, మోత్కూరు సురేష్, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, అన్నపు వెంకన్న, తోట్ల యాదగిరి, బందెల రవి, ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య తదితరులు మద్దతు తెలిపారు.

## నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వెంకటేష్ గౌడ్

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>
మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబానికి గోపిరాజు అతని భార్య ఇటీవల ఆరోగ్యం క్షమించడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో వైద్య ఖర్చుల నిమిత్తం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని గోపిరాజుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాతలు ముందుకు వచ్చి నిరుపేద దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపిద్దాం

<u>మోత్కూరు ప్రభాతవార్త:</u>
మండలంలోని పనకబండ గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బూత్ నెంబర్ 21 బుధవారం బూత్ మీటింగ్‌లో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ.. వంద మందికి ఒకరిని నియమించడం జరిగిందని, మనమంతా కలిసి



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యేని అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. మనం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మాజీ సర్పంచ్ బత్తిని హనుమంతు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి, లోతుకుంట దేగయ్య, అప్పం జలంధర్, వల్లందాస్ సత్తయ్య, పొన్నెబోయిన రాములు, లోతుకుంట బక్కయ్య, వడ్డేపల్లి యాదగిరి, బట్టు రాజు, మల్లు, లోతుకంట మచ్చగిరి, వడ్డేపల్లి పరశురాములు, వడ్డేపల్లి రాములు, లోతుకుంట లచ్చయ్య, బత్తిని మురళి, బత్తిని సోమయ్య, సైదులు, గంధమాల కృష్ణయ్య, గట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానం

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>
తుర్కపల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 22వ తేదీన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. జిల్లా స్థాయిలో పాల్గొని బహుమతులు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ మానే ఉమాదేవి, సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ప్రతిభా రాజేష్, ఏపీఎం యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వరి స్వామి కళ్యాణోత్సవం

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో గల శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 27 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు, సుప్రభాత సేవ, మూలమూర్తులకు క్షీరాభిషేకం, గణపతి పూజ, స్థాపితదేవత విశేష పూజలు, హావనం, పూర్ణాహుతి, దిగ్బలి నిర్వహించి వేద బ్రహ్మణులు వేదమంత్రోచరణాలతో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఒగ్గు పూజారులచే ఊరేగింపు, అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తొలిచుక్క మాధవి శ్యామ్‌కుమార్, పాండురంగ ఆశ్రమం వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల గోపాల శర్మ, అప్పల భవానంద శర్మ, సత్యం పంతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరిగి అక్రమార్కులు పైసా వసూల్





**యాదాద్రి ఆలయ ప్రాంతాల్లో అక్రమార్కులు భక్తుల నుంచి విచ్చలవిడిగా పైసా వసూలు**

**పట్టించుకోని అధికారులు**

**తూతూ మంత్రంగా చర్యలు**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయం పరిధిలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు తమ మొక్కు తీర్చుకునే విధంగా స్వామివారికి టెంకాయ కొట్టడానికి కొండపైన ఆంజనేయస్వామి వారి ఆలయం దగ్గర టెంకాయలు కొట్టుకునే విధంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. అయితే భక్తులు కొట్టిన కొబ్బరి కాయల చిప్పలను తీసుకోవడానికి ఆలయ అధికారులు గతంలో టెండర్ వేశారు. అయితే వారి టెండర్ రద్దు కావడంతో మళ్లీ టెండర్ వేసేంతవరకు ప్రస్తుతం కొబ్బరి చిప్పలు తీసుకోవడానికి ఆలయ అధికారులు ఒక వ్యక్తికి ప్రతిరోజు అన్నదానానికి కొంత డబ్బులు ఇచ్చే విధంగా నిర్ణయించి అప్పజెప్పారు. అయితే ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర కొంతమంది కొబ్బరి కాయలను తీసుకొని వారే కొడుతు భక్తుల నుంచి కొబ్బరి కాయ కొట్టడానికి ఒక్కో కొబ్బరికాయకు రూ.10 నుంచి రూ.20 వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. అలాగే కొబ్బరికాయలు కొట్టిన నీళ్లను బాటిళ్లలో నింపి ఒక్కో బాటిల్ రూ.50 నుండి రూ.100 వరకు అమ్ముకుంటున్నారు. స్వామివారికి కొబ్బరికాయ తమ చేతులతో కొట్టకోని తమ మొక్కులు నెరవేర్చుకోవాలని వచ్చే భక్తులు తమను కొబ్బరికాయ కొట్టనివ్వడం లేదని బెదిరించి మరి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ ఆలయంలో ఇంత దౌర్జన్యంగా భక్తులను ఇబ్బంది పెడుతున్న వారిపై అధికారులు ఎందుకు చర్య తీసుకోవట్లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొబ్బరికాయలు కొట్టే స్థలంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టుగా గత కొన్ని రోజులగా చాలా చానల్లో, పేపర్లో వచ్చినప్పటికి అధికారులు మాత్రం అప్పటివరకు చర్యలు తీసుకున్నట్టుగా చేసి వదిలేస్తున్నారు. అయితే ఇదే అణువుగా చేసుకున్న అక్రమార్కులు భక్తుల నుండి టెంకాయలు కొడుతూ అధిక మొత్తంలో డబ్బులు వసూలుప చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ విషయంపై ఆలయ ఈవో చొరవ తీసుకొని డబ్బులు వసూలు చేసే వారికి సహకరిస్తున్న వారిపై, వసూల్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

**ఈ సందర్భంగా భక్తుడు మాట్లాడుతూ..**

నాపేరు బొమ్మర వెంకటేశ్వర్లు, నేను ఇనుగుర్తి నుంచి స్వామివారి దర్శనానికి వచ్చాను. ఇక్కడ కొబ్బరికాయలు కొట్టే స్థలంలో మమ్మల్ని కొబ్బరికాయలు కొట్టనివ్వకుండా వాలే తీసుకుని కొబ్బరికాయలు కొడుతూ మా దగ్గర కచ్చితంగా కొబ్బరికాయకు ఇంత అని వసూలు చేయడం కరెక్టు కాదని, కనీసం ఇచ్చినంత తీసుకోకుండా డిమాండ్ చేయడం ఏంటని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులను ఇలా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదని, వీరిపై ఆలయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



## పార్టీ సంస్థాగత బలోపేతంపై
# దృష్టిసారించిన కాంగ్రెస్

**19న సన్నాహక సమావేశాలు ...ఎంపి ఉత్తమ్ వెల్లడి**



నడిగూడెం, మే 17 ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో పార్టీ సంస్థాగత బలోపేతంపై కాంగ్రెస్ దృష్టిసారించింది. అసెంబ్లీ ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపధ్యంలో సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందనే ఉద్దేశ్యంతో ఈ నెల 19న కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రాల్లో శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ ఎంపి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పూర్తి స్థాయి బూత్ కమిటీలు, గ్రామ కమిటీలను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో రెండు నియోజకవర్గాల్లో చేపట్టి పూర్తిగావించిన అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రతి ఓటర్‌కు చేరేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కొందరు నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి పనులను ప్రచారం చేస్తున్నప్పటికీ మరి కొంత మంది నిర్లక్ష్యం చేయకుండా ఉండేందుకు, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు గాను ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ఈ నెల 19న కోదాడలో మద్యాహ్నం 12 గంటలకు నియోజకవర్గ స్థాయి శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుంది. వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. పార్టీ శ్రేణులు గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదికలను అందజేయాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన నేపధ్యంలో ప్రజలకు తెలియపరచి చైతన్యపరిచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వివిధ హోదాల్లో ఉన్న నాయకులంతా సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలని ఉత్తమ్ కోరారు.

# యాదాద్రిలో భానుడి భగభగా



కాలు కాలుతుండడంతో మనవరాలు చున్ని కాళ్ల కింద వేసి నడుస్తున్న వృద్ధురాలు



కాలుకు కర్చీపులు కట్టుకుని నడుస్తున్న వృద్ధురాలు

**-ఆలయ ప్రాంతాల్లో ఎండ తీవ్రతకు భక్తులు విలవిల**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని పునర్నిర్మాణం తర్వాత ఆలయాన్ని చూడడానికి అలాగే తమ ఇష్టదైవం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నరూ. అయితే కొండపైన ఆలయాన్ని పూర్తిగా కృష్ణ సిల్లాలతో నిర్మించడం వలన భక్తలలకు ఎండ తీవ్రతతో కాళ్ళు కాలకుండా ఆలయ పురవీధులలో భక్తులు తిరిగే ప్రాంతాలలో చలువ పందిర్లు ఏర్పాటు చేయకపోవడం వలన భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని ఆలయ బయటకు అడుగుపెట్టగానే ప్రస్తుతం ఉంటున్నటువంటి ఎండ తీవ్రతకు కృష్ణ శిలలు పూర్తిగా వేడెక్కి భక్తులకు అడుగు పెట్టడానికి కూడా వీలుకానంతగా కాళ్లు కాలుతుండడంతో వృద్ధులు, చిన్న పిల్లలు, దివ్యాంగులు కాళ్ల బొబ్బలు లెక్కుతున్న కాళ్లకు ఆడ పిల్లల చున్నీలు, కర్చీపులు కట్టుకొని మరి ఇబ్బందులు పడుతూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ విషయంపై పలు ఛానల్లో పేపర్లలో ఎన్నో సార్లు ప్రచురించినప్పటికీ ఆలయ అధికారులు ఇంతవరకు చలువ పందిళ్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు తీవ్రగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా పునర్నిర్మాణం చేయడంతో ఆలయాన్ని చూడడానికి భక్తులు వస్తుండడంతో వారికి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు చలువ పందిర్లు అలాగే త్రాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేసే విషయంలో ఇకనైనా వెంటనే చర్యతీసుకుని చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని కోరారు.



కాళ్ళ మంటలు తట్టుకోలేక పరుగెత్తుతున్న చిన్నారులు

# ధాన్యం కొనుగోలు వేగవంతం

**లారీల కొరతతో ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా గోదాములకు తరలిస్తున్న అధికారులు .. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**



**తిప్పర్తి, మే 17, ప్రభాతవార్త:** తిప్పర్తి మండల కేంద్ర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. ధాన్యం తూకం వేసిన వెంటనే ట్యాగ్ చేసి మిల్లుకు పంపించాలని ఆదేశించారు. రామలక్ష్మణ్ మిల్‌వారికి అధనంగా మార్కెట్ యార్డులో కేటాయించిన గోదాంలో ధాన్యం బస్తాల అన్‌లోడింగ్ పరిశీలించారు. గోదాంలో సెంటర్ నుండి ధాన్యం అన్‌లోడింగ్ చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

